# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

*A Very Happy Mother's Day To All Of You*



"అమ్మ" అన్న తీయని పదం
ఆ దేవుడు మనకిచ్చిన కమ్మని వరం

—జయసుధ


**TFAS, C/O Dr. Bhavaraju**
**1061 VAIL ROAD**
**PARSIPPANY, NJ 07054**



Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ



**MAY 1992**


**Address Correction Requested**

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*

Krishna Rao & Jayabharahi Korapati

# సర్వర్ దేవుడు




ఆ ఊరికి ట్రాన్స్‌ఫరయిన నాలుగు రోజుల్నించీ వామదేవరావు హోటల్‌లోనే భోజనం. భోజనం ఫరవాలేదు కానీ కూరలే మరీ నూనె మొహం ఎరగనట్టు, కారం దయకి నోచుకోనట్టూ చప్పగా ఏడుస్తున్నాయి. ఇంటి దగ్గర వేపుళ్ళు తింటం అలవాటయినవాడిని కావడంతో ఆ కూరలు తినాలంటే ఇబ్బందిగా అనిపిస్తోంది. ఓ రోజు భోజనం చేస్తుంటే నాకు హఠాత్తుగా గుర్తుకొచ్చింది ఆ విషయం. ఒకసారి మిత్రుడు ప్రేమకుమార్‌ను చూద్దామని గుంటూరు వెళ్ళాను. వాడూ బ్రహ్మచారి కావడం మూలాన ఓ హోటల్‌లో మీల్స్ టికెట్స్ తీసుకున్నాడు. నన్ను కూడా వాడితోబాటే హోటల్‌కు తీసుకెళ్ళాడు. అందరికీ మామూలు కూరలు వడ్డించే సర్వర్ మాకు మాత్రం రెండు కప్పుల్తో బంగాళా దుంపల వేపుడు తీసుకొచ్చి ఇచ్చాడు. ఆశ్చర్యంగా చూస్తున్న నన్ను గమనించి చిరునవ్వు నవ్వుతూ వాడు మెల్లగా నా చెవిలో గొణిగాడు. మనకి కూరలు వడ్డించే సర్వర్‌కి నెలకో ఇరవై రూపాయిలు పడేస్తుంటాను. వాళ్ళ స్టాఫ్ కోసం చేసుకున్న వేపుడు నాకిస్తూ వుంటాడు. నా బుర్రలో ఓ ఆలోచన తళుక్కుమని మెరిసింది. తృప్తిగా శ్వాస పీల్చుకుని, భోజనం అయిందనిపించి బయటపడ్డాను. పాన్ షాప్ దగ్గర సిగరెట్ కాలుస్తూ నిలబడ్డాను. అప్పుడప్పుడు సిగరెట్ కాల్చుకోవడానికి ఆ సర్వర్ పాన్‌షాప్‌కు రావడం రెండు మూడుసార్లు గమనించాను నేను. ఓ అరగంట నిరీక్షణ తర్వాత ఆ సర్వర్ దేవుడు బయటకు వచ్చాడు. పాన్‌షాప్ దగ్గర ఆగకుండా ముందుకు సాగిపోతున్న అతని వెనకాలే నేనూ నడుస్తూ అతనితో మాటలు కలిపాను.

"ఎక్కడికయ్యా, బజారుకా!"

"ఈ రోజు రాత్రి 9 గంటల నుంచీ నాకు రెస్టుసార్! కాస్త బజారులో పనుండి వెడుతున్నాను!'

ఇంకో రెండు నిముషాలు సంభాషణ జరిగింతర్వాత అడిగేశాను.

"చూడవయ్యా! మీ స్టాఫ్ కోసం కాస్త నూనె, కారం బాగా వేసి వేపుళ్ళు చేసుకుంటూ వుంటారుకదా!"

అవునన్నట్టు తలూపాడతను.

"దాంట్లో రోజూ నా కోసం కాస్త వేపుడు తీసి ఇస్తూ వుండు. నీ కష్టం ఉంచుకోనులే" అంటూ ఇరవై నోటు తీసి ఇవ్వబోయాను. అతని చేయి ముందుకు రాకపోవడం చూసి సరిపోలేదేమోనని పర్సులోంచి మరో పది తియ్యబోయాను.ఇంతలో అతని కంఠం వినిపించింది. "చూడండి సార్! నేను డిగ్రీహోల్డర్ని. నా పట్టాతో నాకుద్యోగం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో నాకు ఈ ఉద్యోగం దొరికింది. ఇప్పుడు రెండు పూటలా చక్కగా తిండి తినగలుగుతున్నాను. మా ఇంటివాళ్ళకీ అంతో, ఇంతో సాయం చెయ్యగలుగుతున్నాను. నాకు తిండి పెడుతున్న మా యజమానికి ద్రోహం చెయ్యలేను సార్- క్షమించండి" వడివడిగా ముందుకు సాగిపోయాడతను. అతని సంస్కారానికీ, స్వామి భక్తికీ ఆశ్చర్యపోవడంతో పాటు మనసులోనే అతన్ని అభినందించాను. మర్నాటి నుంచీ వేరే హోటల్‌లో భోజనం చేయడం మొదలు పెట్టాను-

అక్కడ భోజనం బాగుంటుందని మాత్రం కాదు- అతనికి నా ముఖం చూపడానికి మనసొప్పక.

— శ్రీధర శ్రీరామకృష్ణ

"ఒరేయ్! ఈ రోజు మన క్లాసుమేటు సుజాత నా చెంపను తన చేతితో తడిమిందోయ్!"

"ఆ! మా... వినిపించిందిలేవోయ్!"


**Jewels India Jewels Inc.**
**Kohinoor Diamonds** AT SAM & RAJ

*The Trendsetters in diamond & gold jewellery*

NUMBER ONE IN GOLD BUSINESS



**24 KT. BANGLES**
CHAINS AND KARA BARS & COINS
**22 KT. JEWELRY**
CORAL~JADE PEARLS ETC

**GOLD LINES**
**(718) 507-1222**
**(718) 507-1523**
**MAIL ORDERS ACCEPTED**
CLOSED TUESDAYS

In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
*We Trust And Respect Your Word, Why Go Somewhere Else?*
*Do Not Settle For Less—Buy The Best*

*37-08 74th Street, Jackson Heights, N.Y. 11372*

**Great Gift Idea: For every religious gold coin you buy from us, we will donate some money to TANA or TFAS - Your Choice.**




1992 తెలుగు కళా సమితి బహుమతి పొందిన కార్టూను.

# తెలుగు జ్యోతి

**************************

సంపుటి: 9 మే 1992 సంచిక: 5

**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 463-1066

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


ముఖచిత్రానికి సంబంధించిన గేయం 5వ పేజీలో చూడండి.

## మామాట

మదర్స్‌డే సందర్భంగా పాఠకులకు శుభాకాంక్షలు.

నూరవ సంచిక హడావుడి అయిపోయింది. ప్రత్యేక సంచిక బాగుందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. అందరికీ మరోసారి కృతజ్ఞతలు.

జయసుధగారు పంపిన గేయం, ముఖచిత్రం ఇంకొన్ని వ్యాసాలకు, కథలకు దోహదం చేసింది. ముఖ్యంగా రాజ్యలక్ష్మిగారు వ్రాసిన కథానిక నా హృదయంలో దుమారం లేపింది. క్రొత్త నీళ్ళు వచ్చి పాతవాటిని త్రోసివేస్తాయని భౌతికంగా అనుభవిస్తున్నా, మమతలు, మమకారాలు మానవ నైజమునకు సంబంధించినవి. వీటిని మార్చగలమని, మరచిపోగలమని అనుకోవడం మిథ్య. జీవితము, సంసారము, కుటుంబం, సంఘం– వీటన్నింటికీ పరస్పర సంబంధాలు ఏర్పరచుకుని, ఒకదానిపై మరొకటి ఆధారపడుతూ, గతానికి, వర్తమానానికి, భవిష్యత్తుకు వారధులను కట్టుకుంటాడు పరిణతి చెందిన మానవుడు.

అనాదికాలం నుండీ తృప్తిగా నివశించడానికి ఒక్క ధనమే ప్రమేయం కాదు అనుబంధాలను ఏర్పరచుకుని ప్రతివారూ యితరులకని కొంత త్యాగం చేయడం, తద్వారా కలిగే తృప్తి, ఆనందం ఏ నాణెంతో కూడా కొనలేమని, మన సంస్కృతి పలువిధాలా చెప్తూనేవున్నది. అయితే నవీనకాలంలో మానవుడు సృష్టించిన హెచ్చుతగ్గులు అందువల్ల రూపొందే ఈర్ష్యాసూయలు మనశ్శాంతిని దూరం చేస్తున్నాయి. మనందరం ఈ విషాద వలయంలో చిక్కుకున్నవాళ్ళమే. ఈ కృత్రిమ వాతావరణంలోంచి బయటపడి, ఈ శరవేగజీవనవిధానానికి ఆనకట్టకట్టి, జీవనపరిధులను పునహా ఏర్పరచుకోవలసిన అవసరం ఎంతో వుంది. ఒక్క క్షణం ఆలోచించండి.......

ఇట్లు,
మీ సహజీవి,
కి.ర.

## విషయ సూచిక


1. సర్వర్ దేవుడు....శ్రీధర శ్రీ రామకృష్ణ .......... 3
2. మామాట.......... 4
3. అమ్మ........గేయం........జయసుధ .......... 5
4. ఈ ప్రవాహమనంతం....గేయం....ఇందిర .......... 5
5. కాలగమనంలో మరో అడుగు..గేయం..పార్వతి పొన్నలూరి.......... 5
6. మాతృహృదయం......కథ...పి. రాజ్యలక్ష్మి రంగారావు .......... 7
7. 20 Qns. of the month.......K.V.Rao .......... 9
8. Question of the Month....K.V. Rao .......... 9
9. ఆడదే....కథ...ముద్దంశెట్టి హనుమంతరావు .......... 11,12,13
10. పాపకు నాన్న...కథ....తెన్నేటి సుధ .......... 14,15
11. నేటి కవిత....గేయం...ఆచార్య తిరుమలరావు .......... 17
12. లవ్ లెటర్...కథ...అనామకం.......... 17
13. Youth Page..Opinion..Sailaja Sastry .......... 19
14. From the President........ .......... 20,21
15. A Birthday Roast & Toast.. U. Gopal Rao .......... 21
16. ఫోన్ చేయడం....గేయం......ఆరుద్ర .......... 23
17. సుడిగండంలో ముక్కుపుడక..కథ...సత్యం శంకరమంచి .......... 25
18. నేనవర్ని...గేయం...శైలజ సోమయాజుల .......... 27
19. నీవెవరవు....గేయం....దామెర్ల వీరప్రతాప్ .......... 27
20. అమ్మ......గేయం.....ధనికొండ వెంకటేశ్వరి .......... 27
21. శరుడు శంకరవర్మ.......కథ .......... 29
22. మంత్రాలకి చింతకాయలురావు..కథ...పోలాప్రగడ .......... 29
23. Matrimonials .......... 31
24. మనసులో మాట....కథ....మార్గాన మహేశ .......... 33,35
25. కాన్వెంట్ జంక్షన్.....గేయం....కనకప్రసాద్ .......... 35
26. Answers to 20 Qns...K.V.Rao .......... 37
27. Application Form .......... 34


**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


****************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

## అమ్మ

మనకు దేవుడు ఇచ్చిన కమ్మని వరం
అమ్మ అన్న తీయని పదం
అమ్మ,అమ్మీ, మామా,మమ్మీ
ఎలా పిలిచిన ఉన్నది అందులో ఒకే అర్థం
అది అంతులేని అనురాగం,
వెలలేని గొప్ప అనుబంధం

అనుభవిస్తుంది తను ఎన్నో కష్టాలు
ఎదురుకుంటుంది ఎన్నెన్నో నష్టాలు
మింగుతూ ఎన్నో దుఃఖాలు
కోరుకుంటుంది పిల్లలకు సుఖాలు

అమ్మ అంటే ఒక దేవత
గుండెనిండా నింపుకొన్న మమత
అమ్మకు మారు పేరు త్యాగం
అందులోనే అనుభవిస్తుంది తను భాగ్యం

'అమ్మ' అనే పిలుపులో ఉంది ఎంతో అందం
కలిగిస్తుంది అమ్మకి ఎంతో ఆనందం
ఆ పిలుపే తనకు ఒక గీతం
ఆ పిలుపులోనే గడుపుతుంది జీవితం

ఆమే ఒక సాటిలేని అనురాగమయి
త్యాగమయి
కరుణామయి
ఎల్లలులేని ప్రేమను పంచే ప్రేమమయి.

—జయసుధ
*Passaic, NJ*

## ఈ ప్రవాహమనంతం

తామాచరించని
నీతులు బోధించి
స్వదేశాభిమాన
సుధలు గ్రోలించి
ధర్మయుద్ధాలంటు...
దేశరక్షణకంటు...
వివిధ దేశాల
సామ్రాజ్యవాదులు జరిపే
నిత్యసంగ్రామాలలో
నసువులు బాసిన
సుతులుగన్న తల్లుల
కన్నీరు దక్క
కానరాదీ ధరను
యానకట్ట లేని
నీటి ప్రవాహమొక్క టేని!

(చైనా దేశపు మహాకవి
*Li Po (705 - 762 AD)* కవిత
చదివాక *inspire* అయి
వ్రాసినదీ కవిత)

—ఇందిర
*Suffern, NY*

## కాలగమనంలో మరో అడుగు

ఎవరో తలుపు తడుతున్నారు
వస్తున్నా! అనాలనుంది
గొంతు పెగలడం లేదు
చెంగున లేగదూడలా
ఎగిరి గంతెయ్యాలనిపించినా
నరనరాల వ్యాపించిన నిస్సత్తువ
ఎవరొచ్చారో తెలుస్తూనే ఉంది
అంతదూరాన్నుండే
ఆ పాదాల సవ్వడి
ఆ వైపుగా వీచేగాలి
నన్ను అమాంతంగా
తట్టి లేపుతుంది
అలవాటుగా
అస్వతంత్రపు ముసుగులో
బద్ధకంగా పడుకొన్న నేను,
నాలాంటి వారందరు
చిరకాల పరిచితాలైన
ఆ పిలుపుల ధ్వనులకు
ఉలిక్కి పడతారు
రాకపోకలు అలవాటె అయినా
ప్రతి రాక వెనుక
ఈ కథ ఇలాగే ఉంటుంది
మామూలుగ వచ్చి వెళితే
టీ యో, కాఫీయో ఇచ్చి
ఆత్మ వంచనతో అందంగా నవ్వి
కుశల ప్రశ్నలడిగి
వాకిలి దాక సాగనంపుదును
కాని,
గుండె నిండుగా ప్రశ్నలతో
నన్ను నిలువునా
సూదుల్లా గుచ్చే చూపులతో
ఎదురుగా నిల్చొంటె
ఏ సత్కారాన్ని జరపను?
అధికార దాహానికి బలయిన
అల్పజీవుల చిట్టాలు,
కటకటాల్లో, క్రౌర్యం కోరల్లో,
అమాయకత్వం చేసే మౌనరోదనలు
ప్రపంచాన్ని తలక్రిందులు చేసే
అవకాశవాదం రెండునాల్కల మంటల్లో
ఆహుతి అవుతున్న సిద్ధాంతాలు,
కూర్చొన్న కొమ్మని నరుక్కున్నట్లు
సృష్టిని నానా భీభత్సం చేసే
కాలుష్యపు కాలకూట జ్వాలలు,
ఇలా,
ఒకటేమిటి?
సృష్టి నలుమూలలనుండి
కాలగమనంలో
తన ప్రతి అడుగుచాటున దాగిన
కన్నీటి గాథల వ్యథలన్నీ
అలసటుగా మూసిన
ఆ కనురెప్పల వెనుక
కాలవాహినిలో బరువుగా
వ్రేలాడుతుంటాయి.
చౌరస్తాలో వెలిగే
ఎఱుపు నీలివెలుగుల
మధ్యకాలంలో
కార్ల అద్దాల్ని
తళతళ లాడించే
పసి జీవితాల్లో
పగిలిన గాజుపెంకులు
ఆ చేతుల్లో కసిగా నలుగుతుంటాయి.
అణువణువునా అగాధాలే అయితే
ఏ పథం గమ్యం చేరుతుంది?
రక్తసిక్తమయిన ఆ చేతుల్ని
ఏ గంగ పవిత్రం చేస్తుంది?
అయినా,
ఆశ నా ఉనికి
ఆశ నా ఊపిరి
ఆశ నా సహజీవితం
అందుకే,
ఉన్నంతలో
ప్రశాంత పారిజాతాల్ని
ఆ కనురెప్పలపై అద్ది
మానవత్వపు తడిని
ఆ చేతులకు రాసి
ఇలా విన్నవించాను.
మానవులం మేము! అయినా,
స్వార్థం, అవినీతి,
అవకాశవాదం, అమానుషత్వం
మాకు లభించిన
వంశపారంపర్యపు నిధులు
ఆ నిధుల్ని కొల్లగొట్టి
పునాదుల్ని కదిలించాలి.
అందుకు సమయం కావాలి.
మానవత్వపు చిరుదివ్వెలు
కొద్దిగానో, గొప్పగానో
విశ్వంలో అన్ని మూలలా
మినుకు మినుకుమంటున్నాయి.
చిన్నదయినా, పెద్దదయినా,
వెలుగు వెలుగే!
వెన్నంటి వెంబడించే
అపజయాల నీడల్ని
ఈ వెలుగుతోనే ఎదుర్కొంటున్నాం!
అంటూ,
ఆశల బాసలు చేసాను.
నా కళ్ళు కన్నీటి మాలలు వేస్తున్నాయి.
ఆ కళ్ళు ఆశగా మిలమిలలాడాయి.
నా గుండె నిండుగా ఉత్సాహం
వాకిట్లో రథం కదిలింది.
గుఱ్ఱపుడెక్కల ధ్వనులు దూరం అవుతున్నాయి.
కాలచక్రపుటిరుసుల రాపిడిలో
నూతన సంవత్సరం
నవ్యంగా వెలుగుతూ
మనసారా ఆహ్వానిస్తున్నది.

—పార్వతి పొన్నలూరి
*Passaic, NJ*

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Healthways

**(908) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**TINT OF GOLD, CO.**
**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries
Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**

**Sari Emporium**
**&**
**Sona Jewellers**

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

**T. RAPOOR, M.D.**

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(908) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

# మాతృహృదయం

— పి. రాజ్యలక్ష్మి రంగారావు, Madras, TN

ఈ భూమి, ఈ ఇల్లు నాది అంటే భూమాత అదేపనిగా విరగబడి నవ్వుతుందే అని మా అమ్మమ్మ చిన్నతనంలో చెప్పినమాట నిజమని ఇన్ని సంవత్సరాల జీవితంలో తెలుసుకున్నాను. పెళ్ళి అయి మద్రాసు నగరంలో అడుగుపెట్టి కష్టసుఖాలు, బరువు బాధ్యతలు అనుభవించి, పిల్లల చదువులు, చిన్న ఉద్యోగంలో నుంచి ఆఫీసరుగా అయిన తర్వాత అమ్మయ్య, ఒక ఇల్లు అయినా కట్టుకోవాలి అనే భావన రావటం, స్థలం కొనడం అయింది.

"అమ్మా, 4 బెడ్‌రూమ్స్ కట్టాలి. చక్కగా తోటవెయ్యాలి. కూరలు, పూవులు మనం కొనుక్కోకుండా మనమే పండించాలి" అనే యిద్దరి కొడుకులమాట, తనకు తోట అంటే అతి ఇష్టము అవడంతో చుట్టూ నాలుగు వైపులా స్థలం ఉంచి, చక్కగా మధ్యలో 4 బెడ్-రూమ్స్, డ్రాయింగ్ రూము, స్టోరురూముతో, పెద్ద కిచెన్‌తో, కారు పార్కు షెడ్‌తో చక్కగా అందంగా కట్టాము.

పిల్లలు, మేము మెయిన్‌గేటుకు ఎదురుగుండా అశోకవృక్షాలు వేసి ఒక వైపు కూరలు ఇంకో వైపు పూలచెట్లు వేసాము. ఇంటిచుట్టూ లైనుగా కొబ్బరి చెట్లు, వెనుకవైపు మామిడి, జామ, నిమ్మ, సపోటా చెట్లు వేసాము. కొత్త స్థలం అవటంతో మోటారు వేసి నీళ్ళు పెడితే చక్కగా కూరలు పండేవి. మల్లెలు, మొల్లలు, జాజులు, గులాబీలు, పారిజాతాలు, మందారాలతో నందనవనం మా యింట్లోనే ఉన్నదా అన్నట్లుగా ఉండేది. ఎవరు వచ్చినా చక్కగా పండిస్తున్నారు అని మెచ్చుకునేవారు. అందరికి పంచేవాళ్ళం. వాళ్ళు మెచ్చుకుంటూంటే మాకు గర్వంగా ఉండేది.

అలా ఆనందంగా రోజులు గడిచిపోతున్నాయి.

ఆయన రిటైర్మెంటు అవటం ఇంకా సంవత్సరం ఉండనగానే పెద్ద-వాడు ఇంజనీరుగా పనిలో చేరాడు. ఉన్న ఊళ్ళో రావడం అదృష్టం అనుకున్నాము. రెండోవాడు డిగ్రీ అవగానే పైకి చదవనని ఎయిర్‌లైన్స్ జాబ్‌లో చేరడం, ఆయన రిటైర్ అవడం అయింది. ఇహ ఇద్దరికి పెళ్ళిళ్ళు చేస్తాము, హాయిగా బాధ్యతలు తీరుతాయి అని అనుకునేటప్పటికి —

పెద్దవాడు అమెరికా వెళ్ళడానికి ప్రయత్నించడం, వెళ్ళడం అయింది. "ఏరా! వెళ్ళాల్సిందేనా" అంటే, "నాకు యింకా పైకి రావాలని ఉందమ్మా! ప్లీజ్ పంపించండి. ప్రతివారం ఫోను చేసి మాట్లాడుతానుగా. అమెరికాలో జాబ్ రావడం అంటే మాటలా! నీకు ఏంతెలియదు. ఎంత జీతం అనుకుంటున్నావు. ఇక్కడ 3000 రూపాయలు, అక్కడ 3000 డాలర్లు వస్తే మన రూపాయలలో ఎంత ఎక్కువో నీకు తెలుసా! అందరూ చిన్నప్పుడు అలా వెళ్ళి సంపాదించుకుని వస్తున్నారమ్మా! 2, 3 సంవత్సరాలలో తిరిగి వస్తానుగా! మా అమ్మవు కదూ! ప్లీజ్" అంటూ వెళ్ళాడు. "4 సంవత్సరాలు అయిందిరా! ఎప్పుడు వస్తావు" అంటే గ్రీన్ కార్డు రావాలి అమ్మా! వస్తానుగా అని ఓదార్చేవాడు. ఇప్పుడే మంచి కంపెనీలో పని దొరికింది. మంచి జీతం వస్తుంది అని కళ్ళనీళ్ళు తుడవడానికా అన్నట్లు బట్టలు పంపించేవాడు. నీ కొడుకుకు ఎంత ప్రేమ అమ్మా! అమెరికా వెళ్ళినా ఎన్ని పంపిస్తున్నాడు. తల్లి, తండ్రిని, తమ్ముడిని మరువలేదని అందరూ మెచ్చుకుంటూంటే కొంచెం ఆనందంగా గడిపాము.

"అమ్మా! ఒక్కసారి నేనుకూడా వెళ్ళివస్తాను. అన్నయ్యను చూడా-లనిఉంది. పైగా టిక్కట్టు మనం డబ్బు పెట్టి కొననక్కరలేదు. నాకు ఫ్రీగా ఇస్తానన్నారు అంటే కాదనలేకపోయింది. గలగల పారే సెలయేరు ఎండిపోయినట్లయింది మనస్సంతా, రెండోకొడుకు కూడా రాకుండా అక్కడే ఉద్యోగం చూచుకోవడంతో. మన పక్క ఊరా వెళ్ళివద్దాము అనటానికి. డబ్బు కావాలి. వీసా రావాలి. ఎన్ని ఉన్నాయి. ఇద్దరు ఒకచోటకాకుండా చెరో చోటా ఉన్నారు. "ఒక్కరయినా యిక్కడ ఉండండిరా" అంటే నీది అంతా సెంటిమెంటు మనస్సు. వచ్చేస్తాంగా అంటారు ఫోనులో. నువ్వు ఇక్కడకు వస్తే మళ్ళా వెళ్ళనంటావు అమ్మా! కార్లు కొన్నాము. రోడ్లు చక్కగా నీటుగా ఉంటాయి. తిండి ఎంత చౌకనో నీకు తెలుసా. జ్యూసులూ, పాలు, పెరుగు, వెన్న, చీజ్, కూరలు ఎంత బాగుంటాయో! ఎంత చక్కగా, నీటుగా ప్యాక్ చేసి ఉంటాయో! అనేవారు.

మమ్మల్ని అయినా తీసుకవెళ్ళండిరా. లంకంత కొంపలో దిక్కు దిక్కుమనుకొంటూ ఉండలేకపోతున్నాము. ఎంత కష్టపడి కట్టాము. ఎన్ని మొక్కలు వేసాము. ఇప్పుడు కొబ్బరి, మామిడి, జామ, సపోటా ఎన్ని కాస్తున్నాయో అని అంటే, అంత యిల్లు ఎందుకమ్మా, హాయిగా అమ్మివేసి సెంటర్లో ప్లాటు కొనుక్కుని వెళ్ళండి. తోడు వుంటారు ప్లాట్సులో అయితే అని సలహా ఇచ్చేవారు. అమ్మి ఈ డబ్బుతో హాయిగా ఉండవచ్చుగా ఇక్కడే అని అడిగితే, మాకెందుకమ్మా డబ్బు, మేము బాగానే సంపాదిస్తున్నాము. మీరు హాయిగా ఉండండి. వారం వారం ఫోను చేస్తున్నాంగా. ఇండియాలో ఉన్నా, ఏ ఢిల్లీయో, కలకత్తాలోనో వేస్తే వెళ్ళవద్దా. కొంచెం ఓపిక పట్టమ్మా! కాగితాలు రాగానే పంపిస్తాము. ఇక్కడనే ఉందురుగానీ అని చెప్పేవారు.

ఇల్లు చూడగానే ఎంత కష్టపడి కట్టుకున్నది, ఎన్ని మొక్కలు వేసింది వీళ్ళంతా ఉంటారనే కదా. ఇంత యిల్లు భరించలేము, వాళ్ళు రారు. ఏదైనా ప్లాటు కొనుక్కుని వెళ్ళిపోదాం, అని నిర్ణయం తీసుకుని తెలిసిన-వాళ్ళతో చెప్పగానే, "అది మంచిదయ్యా! ఇద్దరూ పెద్దవాళ్ళు అవుతున్నారు. అర్ధరాత్రి ఏంజరిగినా ఎవరికీ తెలియదు. చుట్టూ చాలా స్థలం, చెట్లూ. ఇప్పుడు దొంగతనాలు అన్ని ఇలాంటి చోట్లనే జరుగుతున్నాయి. డబ్బు తీసుకోవడమేకాదు ప్రాణాలు తీస్తున్నారు అని ఇల్లు అమ్మే ఏర్పాటు చేసాడు. 30 లక్షల డబ్బు చూచి అదేపనిగా నవ్వు వచ్చింది ఇద్దరికి.

ఈ డబ్బు ఎవరికి?

ఎవరు తీసుకుంటారు?

వాళ్ళకి పంపించటానికి వీలులేదు.

ఇక్కడ అదేపనిగా చేతిలో ఉంచుకోవడానికి భయం.

చిన్న ప్లాటు తీసుకుని బ్యాంకులో వేసారు.

అమెరికాలో నయినా మీకు నచ్చిన పిల్లలు ఉంటే చేసుకొండిరా. ఒక్కళ్ళు ఎలా ఉంటున్నారు అంటే మాకు ఇష్టమయిన అమ్మాయి దొరకాలి. మేము ఇండియా వచ్చి చేసుకుంటాముగా. బాధపడకు అంటారు. పక్షి పిల్లలు గూడు విడిచి వెళ్ళినట్లే పెరిగిన పిల్లలు అని మనస్సుని ఊరడిస్తుంది గానీ వాళ్ళ చిన్నతనం, ఆటలు, నవ్వులు, చదువులు, ప్రేమలు, చిలిపితనాలు జ్ఞాపకం వచ్చి బాధను దూరం చేసుకోలేకపోతున్నది తల్లి హృదయం.

ఏమన్నా కావాలా అమ్మా, మాకు తెలిసిన వాళ్ళు వస్తున్నారు అన-గానే.....

మీరే కావాలిరా! మీరు ఎప్పుడు వచ్చి కనులకు కనిపిస్తారురా? నాకు కావలసింది మీరేరా! అంటే...

మరీ సెంటిమెంట్స్ పెట్టుకోకమ్మా! అంటారు.

ఇలాంటి బాధ, హాయి, ఆనందం వాళ్ళు అనుభవించినప్పుడుకదా తెలుస్తుంది. పిల్లలు ఇచ్చే ఆనందం ఏమిటో వాళ్ళకు పిల్లలు పుట్టినప్పుడు కదా తెలిసేది. ఆ కాలం ఎప్పుడు వస్తుందో. అలాంటి రోజుకోసము ఎదురుచూడడమే. అంతకన్నా చేసేది ఏముంది.

అమ్మా! నీకు చిన్నప్పటినుండి డైమండ్స్ దుద్దులు ఇష్టం కదా! అని పంపిస్తున్నాము మా ఫ్రెండ్స్ వాళ్ళ అమ్మతో అంటే...

మీరే నాకు డైమండ్స్. మీ చిరునవ్వుల వెలుగులే డైమండ్స్ కన్నా మెరుస్తాయిరా! అంటే ఆ మాటకు అర్థం ఎప్పుడు తెలుసుకుంటారు. ఆ ఆనందపు కాలం కోసం ఎదురుచూస్తుంది అని, జీడిపప్పు వేసి చేసిన పాయసం గొంతుకలోంచి జారడం లేదని, ఆ పప్పులు చూచినప్పుడల్లా తమ్ముడే జ్ఞాపకం వస్తున్నాడు అని, మీకిష్టమైన కూరలు, పులుసులలో మీరే జ్ఞాపకం వచ్చి ముద్ద దిగడంలేదని ఎలా చెప్తుంది. ఎవరు చెపుతారు? ఓ భగవాన్! ఈ భావాలు తీసుకువెళ్ళి వాళ్ళకి వినిపించవా అని కను-కొలకులలో నీరు తుడుచుకుంటూ వేయి కనులతో ఎదురుచూస్తుంది ఆ మాతృహృదయం..........................ఈ కథకు అంతం లేదు...........

LAW OFFICE
OF

**ELIZABETH ANNE LAMB**

277 Broadway, Suite 1308
(Corner Chambers St. 7 Broadway)
New York, NY 10007

**Tel: (212) 385-0222**
**Fax: (212) 766-0077**

**Rajeshwer Rao**
**Kokkirala D.D.S.,**

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

రచనకు మీ చందా
పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు   సం చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

Chetan Wattamwar
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.
**Metropolitan Life**
AND AFFILIATED COMPANIES
Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH.

k.v.rao



After last month's 100 questions and answers for the special issue (100th issue) Telugu Jyothi is back to the usual monthly 20 questions of the month and its answers. This month's subject is HUMAN HAIR.
Not only all mammalian species have hair of one sort or other as a part of the exoskeleton, but the avians (birds) also have similar things in the form of feathers. Both hair and feathers are made of keratin and so also the horns of rhinoseroses. Hair can be smooth, rough, medium and it is genetically pre-determined, although hair tonics etc can change the texture tempararily and as long as it is used. So also hair can be straight, curly and severely curly (like in people of African origin, in whom they can curl so much to ingrow in their own hair !). In the process of evolution, humans have 'reduced' their hair in some areas, and 'increased' in some areas. And here are the questions:

1. On an average, how many hair do you think people have ?
2. Are there totally hairless people ?
3. Which are the totally hairless areas in the body ?
4. Hair is a living tissue - True or not ?
5. What is the 'normal' rate of growth of human hair ?
6. Does hair cutting/shaving increase the rate of growth ?
7. How many hairs do you lose a day ?
8. Can hair turn white overnight, whatever be the cause, except by dyeing ?
9. How thick can the hair grow ?
10. Longest recorded scalp hair is .....?
11. Longest recorded beard hair is .....?
12. How long can hair remian in place ?
13. What metals are present in human hair ?
14. Is hair useful in criminal investigation ?
15. Which civilisation has been credited with using hair dyes first ?
16. What is baldness due to ?
17. What are the 'cures' for the baldness?
18. Who holds the record for 'splitting hair'?
19. Commonest dye used for coloring the hair ?
20. What is the reason for development of facial hair in women?

Answers on page no.....37

*April 1992 Question of the Month*

*Q: In the USA, which month is the most popular for weddings?*

*A: June.*

*May 1992 Question of the Month.*

*Q: What is the meaning of Kosher?* *(Answer in the next month's issue.)*

Pure Kanjeevaram SILK SAREES
NEW ARRIVALS
VARIETIES COLORS
Bargavi Sundararajan
Phone : (908) 819-0773
Fax (908) 985-4799

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009



# ఆడదే అలిగిననాడు

ముద్దంశెట్టి హనుమంతరావు

సాయంత్రం అయిదున్నర దాటింది. ఎండ తీవ్రత తగ్గు ముఖం పట్టింది.

అపుడే స్నానం చేసి బట్టలు మార్చుకుని, నిలువుటద్దం ముందు కూచుని జడ అల్లుకుని, మల్లె చెండును తల్లో తురుముకుంటోంది అమల.

తలుపు తట్టిన శబ్దం అయ్యింది.

త్రాచుపాములా వున్న జడని సుతారంగా ముందుకు వేసుకుని సరిచేసుకుంటూ తలుపు తెరిచింది అమల.

ఎదురుగా భర్త నరేంద్ర. అతనితో పాటు కాస్తంత వయసు మళ్ళిన ఓ వ్యక్తి హుందాగా నిల్చున్నాడు. రోల్డుగోల్డు ఫ్రేము కళ్ళద్దాలు, అతని హోదాని, అంతస్తుని చెప్పక చెబుతున్నాయి.

అమల లోపలికి నడిచింది.

"రండి సార్" అన్నాడు నరేంద్ర. లోపలికి నడుస్తూ.

అతనితో వచ్చిన వ్యక్తి కళ్ళద్దాలు ఓసారి సర్దుకుని హుందాగా నడుస్తూ లోపలికొచ్చాడు. అతని పేరు నరసింహం. అతని చేతిలో ఓ పేకెట్టుంది.

"కూచోండి సార్" నరేంద్ర అభ్యర్థన.

నరసింహం సోఫాలో కూచున్నాడు. చుట్టూ ఓసారి కలయజూశాడు. గది నీటుగా వుంది.

"అమలా, యిలారా" పిల్చాడు నరేంద్ర.

అమల భుజమ్మీంచి చీర చెంగు కప్పుకుంటూ మంద గమనంతో వచ్చింది.

"వీరు మా బాస్ నరసింహంగారు" అంటూ పరిచయం చేశాడు నరేంద్ర.

"నమస్కారమండీ" సవినయంగా అంది అమల.

ఆమె కంఠంలో లాలిత్యం వుట్టి పడింది. అందానికి తగ్గట్టు కంఠమూ లలితంగానే వుందనుకున్నాడు నరసింహం.

"నమస్కారం... కూచోండిలా" తన ప్రక్కనే చోటు చూపిస్తూ అన్నాడు నరసింహం

కాని అమల కూచోలేదు.

"ఫరవాలేదు లెండి" అంది.

నరేంద్ర గుటకలు మింగాడు.

"అమలా వీరి చేతిలోనే నా భవిష్యత్తుంది. వీరు తల్చుకుంటే నాకు ప్రమోషను దొరుకుతుంది. కనక వర్షాన్ని కుమ్మరించే సీటు దొరుకుతుంది. నేనంటే వీరికి ప్రత్యేకమైన అభిమానం వుంది. లేకపోతే వీరు మనింటికి రావడమేమిటి?

మన వివాహానికి రాలేకపోయినందుకు వూరికే బాధపడుతూ ఈ రోజు ఇలా వచ్చారు. వారిని గౌరవించడం మన ధర్మం అలా కూచో ఫరవాలేదు" అన్నాడు నరేంద్ర.

భర్త ఆజ్ఞ శిరసావహించక తప్పలేదు. భార్యామణికి ముళ్ళకంప మీద కూచున్నట్టే నరసింహంకి యెడంగా సోఫాకి ఓ చివర్న ఒదిగి కూచుంది అమల. పరాయి వ్యక్తి పక్కన ఒకే సోఫాలో కూచోవడం యెంతో ఇబ్బందిగా ఫీలవుతున్నా భర్త మాటని కొట్టి పారేయలేకపోయింది. అయితే భర్త ఆజ్ఞని హర్షించలేకపోయింది.

"మీ పేరు యేమిటన్నారూ?" అమె మొహంలోకి చూస్తూ ప్రశ్నించాడు నరసింహం.

"అమల సార్" చప్పున చెప్పాడు నరేంద్ర.

"నువ్వుండవయ్యా. ఆమె మృదు మధుర కంఠంతో చెప్పనీ! ఆమె చెబితే ముత్యాలు రాలిపోతాయా" నరేంద్ర కేసి సీరియస్‌గా చూస్తూ అన్నాడు నరసింహం.

నరేంద్ర మొహం వాడిపోయింది.

"అబ్బే అదేం లేదుసార్! అమలా! నీ పేరు నువ్వే చెప్పు" అన్నాడు.

భర్త ప్రవర్తన కాస్తంత జుగుప్స కలిగించింది అమలకి. అతను ఎంత బాస్ అయితే మాత్రం నరేంద్ర యింతగా దిగజారి పోవాలా? అనుకుంది లోలోన.

"అమల" అంది ముక్తసరిగా.

నరసింహం మొహంలో కొత్త కాంతి పుంజుకుంద. ఓసారి కళ్ళద్దాలు సవరించుకుని ఆమెకి కాస్తంత దగ్గరగా జరిగాడు.

"అబ్బ ఎంత చక్కని పేరండీ పేరు కంటె మృదు మధురమైన మీ పలుకులు సంపంగి పూవులాంటి మీ నాసిక యెవరినైనా ఇట్టే ఆకర్షిస్తాయి సుమండీ" అన్నాడు మందహాసంతో.

అమల కళ్ళల్లో యెర్రని జీరలు ఏర్పడ్డాయి. భర్తకేసి యెర్రగా చూసింది. సర్రున లేచి నిల్చుండి పోయింది.

"ఏమిటండీ! మీ బాస్ కవిత్వం వల్లిస్తున్నారేంటి" అంది కోపంగా.

నరేంద్ర కంగారు పడ్డాడు. చప్పున లేచి భార్య దగ్గరికి వచ్చాడు.

"కోపగించుకోకు అమలా! నీ అందం యెవర్నయినా పిచ్చెక్కిస్తుంది" అన్నాడు మెల్లగా.

"ఆ... ఆ... కరెక్టండీ. మీ అందం మహత్యం అదండీ అమలగారూ ఒక్కసారి మిమ్మల్ని చూసిన వాళ్ళు జీవితాంతం మీ అందాన్ని మర్చిపోలేరు" అంటూ తనని తాను సమర్థించుకున్నాడు నరసింహం.

అమల తీక్షణంగా చూస్తూ యేదో అనబోతూ వుంటే నరేంద్ర కలిగించుకున్నాడు.

"అమలా మన పెళ్ళి పార్టీకి మా బాస్ రాలేక పోయారు. అంచేత నీ కోసం యేదో ప్రెజెంటేషన్ తీసుకొచ్చారు. ఇచ్చేయండి సార్" అంటూ టాపిక్ మార్చేశాడు.

"ఔనవును. మీ కోసం ఈ ప్రెజెంటేషన్ తెచ్చానండీ అమలగారూ" అంటూ తాను తెచ్చిన పేకెట్టును ఆమెకి అందించాడు నరసింహం.

అమల ఆ పేకెట్టుని పక్కనే వున్న బల్ల మీద పెట్టింది. ఆమె వక్షోజాలు కోపంతో వూగిసలాడుతున్నాయి. నాసికా రంధ్రాల్నించి వూపిరి బుసలు కొడుతోంది. ఆ కోపంలో కూడా అమల యెంతో అందంగా అగుపించిందతనికి. అప్పటికి ఆమెనింకా రెచ్చ గొట్టడం మంచిది కాదనిపించిందతనికి.

"నరేంద్ర షురి నేను వెళ్ళొస్తానోయ్" అంటూ లేవబోయాడు నరసింహం.

భార్య కోపాన్ని గమనించిన నరేంద్ర కాస్తంత తికమక పడ్డాడు. అయినా అతని భవిష్యత్తు అతని ధ్యేయంలోంచి తప్పుకోలేదు.

"కూచోండి సార్! మా యింటికొచ్చి యేమీ తీసుకోకుండా వెళ్ళిపోవడం మాకే చిన్నతనం. ఒక విధంగా అవమానం కూడాను. అసలు మా ఆవిడ అలా వెళ్ళనివ్వదు. కదూ అమలా?" అన్నాడు నరేంద్ర.

అమల మౌనం వహించలేక పోయింది.

"ఔనండీ! ఆతిథ్యం స్వీకరించకుండా యెలా వెడతారు? కూచోండి... ఫలహారం, కాఫీ తీసుకొస్తాను" అంటూ లోపలికి వెళ్ళి ఓ ప్లేట్ బిస్కెట్లు, స్వీట్లు తెచ్చి పెట్టింది.

"ఇప్పుడివన్నీ యెందుకండీ అమలగారూ?" అంటూనే ఓ బిస్కెట్ తీసి తినడం ప్రారంభించాడు నరసింహం.

"కాఫీ తెస్తానుండండి" మళ్ళీ వెళ్ళింది అమల.

"అలా వెళ్తోన్న అమల కేసి చూస్తూ, బిస్కెట్ తినటమే మర్చిపోయాడు నరసింహం.

"అలా చూస్తున్నారేంటి? తినండి సార్" అన్నాడు నరేంద్ర.

ఊహాలోకంలోంచి యీ లోకంలోకి వచ్చి పడినట్టుగా ఒకింత తుళ్ళిపడి బిస్కెట్ తినడం ప్రారంభించాడు నరసింహం.

"నువ్వు చాలా అదృష్టవంతుడివోయ్ నరేంద్రా" అన్నాడు నరసింహం.

"ఎందుకు సార్"

"ఇంత అందమైన భార్య లభించినందుకు"

"ఆ! ఏం అదృష్టం లెద్దురూ! ఈ నాటి సమాజంలో హోదా, ఐశ్వర్యం వుంటేనే అదృష్టం వున్నట్టు" నిరుత్సాహంగా అన్నాడు నరేంద్ర.

నరసింహం మెల్లగా నవ్వేడు. నరేంద్రలోని బలహీనతను యెప్పుడో కనిపెట్టేశాడతను.

"అవీ క్రమంగా వచ్చేస్తాయి లేవోయ్. నేను మాటిచ్చానూ అంటే అదెప్పుడూ పొల్లుపోదు"

"మీ దయ"

అమల రెండు కప్పులతో కాఫీ తీసుకొని ఒకటి భర్తకి, మరోటి అతని బాస్‌కి అందించింది.

"మీకు షుగర్ ప్రెషర్ ఏవీ లేవు కదా అంకుల్?" అంది నరసింహంకి కాఫీ అందిస్తున్నప్పుడు.

నరసింహం మనస్సు చివుక్కుమంది. అముదం తాగుతున్నట్టుగా మొహం పెట్టాడు.

"అబ్బే! నాకా రోగాలేం లేవుగాని మీరలా సంబోధించకూడదండీ అమలగారూ. అసలు నాకేం పెద్దవయస్సని?" అన్నాడు.

"ఓ! అలాగా! మిమ్మల్ని చూసి అలా అనుకున్నానండి... కాఫీ తీసుకోండి"

నరసింహం కాఫీ తీసుకుని లేచాడు.

"వెళ్ళొస్తానండీ అమలగారూ! మీరిచ్చిన మధురమైన టిఫిను కాఫీకి థాంక్స్"

"మంచిదండీ"

"సార్! అప్పుడప్పుడూ మీరొస్తూ వుండండి" అన్నాడు నరేంద్ర.

అమల మొహం యెర్ర బారింది. భర్త యెంతగా దిగజారి పోతున్నాడో మరోసారి అర్థం చేసుకుంది. భర్తల్లో ఇటువంటి వెధవలు (పాపం శమించుగాక) కూడా వుంటారా... అనుకుంది.

ఓ ష్యూర్ ... ష్యూర్... రమ్మంటుంటే రాకుండా వుంటానా" అంటూ అమలకేసి చూస్తూ పెదాలు తడుపుకుంటూ ఆమె కోపాన్ని గమనించి చప్పున వెనక్కి తిరిగి బైటికి నడిచాడు నరసింహం.

అమల సోఫాలో కూలబడింది కోపంతో

బైట స్కూటర్ స్టార్ట్ అయిన శబ్దం వినిపించిందామెకి.

నరేంద్ర లోపలికొచ్చాడు.

"ఇల్లాంటి పోకిరీ వెధవని యెందుకు తీసుకొచ్చారండీ మనింటికి?" చిందులు తొక్కుతూ కళ్ళెర్ర జేస్తూ అంది అమల.

నరేంద్ర భార్యని బుజ్జగిస్తున్నట్టుగా ఆమె చుబుకాన్ని పట్టుకున్నాడు.

"ఆవేశం తెచ్చుకోకు అమలా మైడార్లింగ్! పరిస్థితిని ఆకళింపు చేసుకో. వీడే నా భవిష్యత్‌కి బ్రహ్మలాంటివాడు. వాడితో మన పరిచయం మనకే లాభదాయకం. మనకి డబ్బు కావాలన్నా, హోదా కావలన్నా వీణ్ణి మన గుప్పెట్లో పెట్టుకోవాలి. తప్పదు. నువ్వు నా భార్యవే కాదు... నా భాగ్యరేఖవి" అంటూ లాలించబోయాడు నరేంద్ర.

అమల భర్త చేతుల్ని విసిరి కొట్టింది.

"అంటే యేమిటండీ మీ వుద్దేశం? ఆ వెధవతో నేను తిరగాలా?" వుద్రేకంగా అంది అమల.

ఆమె కళ్ళు నిప్పుల్ని కక్కుతున్నాయ్.

"అది కాదు నా అభిప్రాయం అమలా? కేవలం నటన మన అవసరం తీరే వరకూ నటన అంతే" అన్నాడు ప్రాధేయపడుతున్నట్టు.

అమల కాస్త చల్ల బడింది.

"కొంత నయం. ఆపాటి ఆలోచించారు. మీకు నిజంగా డబ్బు పిచ్చి పట్టుకుందండీ. ఆ పిచ్చి యెలా వదల గొట్టడమో నాకు తెలుసు" కోపంగా అంటూ అక్కణ్ణించి విసురుగా వెళ్ళి పోయింది వంటగది కేసి.

నరేంద్ర తృప్తిగా నవ్వుకున్నాడు.

ఆడవాళ్ళ విషయంలో, కాస్తంత అవకాశం చిక్కిందంటే, యే మగాడూ వూరుకోడు... ముందుకు పోవాలనే ప్రయత్నిస్తాడు.

యౌవనంతో పిటపిటలాడుతోన్న అమల అందాల్ని జుర్రుకోవాలన్న ఆశ, ఆరాటం, నరసింహాన్ని నిద్రపట్టనివ్వడం లేదు. అమల భర్త నరేంద్ర బలహీనత అతనికి వల్లమాలిన ధైర్యాన్నిచ్చింది.

* * *

ఓ రోజు లంచ్ టైమ్‌లో నరేంద్రని తన రూమ్‌లోకి పిలిపించాడు, నరసింహం.

"పిల్చారా సార్?" అన్నాడు, నరేంద్ర.

"ఔనోయ్... ఇదిగో యీ స్టేట్‌మెంటు తయారుచేసి నాలుగ్గంటలకంత నా కివ్వు. దీని మీదే నీ ప్రమోషను ఆధారపడుంటుంది..." అంటూ కొన్ని కాగితాలు అతని కందించాడు నరసింహం.

నిజానికి, ఆ పని నరేంద్రది కాదు. అయినా, తన ప్రమోషనుతో ముడిపడి వుందనడం వల్ల, కాదనలేకపోయాడు. "అలాగే సార్..." అంటూ ఆ కాగితాలు తీసుకుని బైటికి నిష్క్రమించాడు, నరేంద్ర.

నరసింహం బైటికొచ్చి స్కూటర్ తీశాడు. స్కూటర్ని నేరుగా నరేంద్ర యింటికి పోనిచ్చాడు.

స్కూటరాగిన చప్పుడు విన్న అమలకి హృదయస్పందన అధికమయింది. భర్త బాసే వచ్చివుంటాడన్న నిర్ధారణకి వచ్చేసింది. ఆమెకి తెలుసు, యెప్పుడో ఒకప్పుడు నరసింహం వస్తాడని. దూరంలో అగుపించిన లేడిని పులి విడిచి పెడుతుందా? అయితే, లేడి అందకుండా తెలివిగా తప్పించుకుంటే, గొడవే వుండదనుకుంది. ధైర్యాన్ని కూడదీసుకుంది.

తలుపు తట్టాడు నరసింహం.

"ఎవరూ?" ప్రశ్నించింది, అమల.

"నేనండీ.." మెల్లగా సమాధానం చెప్పాడు, నరసింహం.

"అంటే..." తెలిసి కూడా అడిగింది.

"మీ ఆయన 'బాస్'ని" మెల్లగావే అన్నాడు.

అమల తలుపు తెరిచింది.

"ఆయన యింట్లో లేరండీ."

"నాకు తెలుసునండీ! నరేంద్ర ఆఫీసులో బిజీగా వున్నాడు."

"అలాగా!" అని అమల అంటుండగానే లోపలికి నడిచాడు, నరసింహం.

"తలుపు వేసెయ్యండి.." అన్నాడతను.

కాని, అమల తలుపు గడియ పెట్టకుండా, దగ్గరగా వేసింది. ఆమెలో ధైర్యం బాగా పుంజుకున్నట్టుంది. ఏ మాత్రం బెదురు అగుపించడం లేదు.

నరసింహం సోఫాలో కూలబడ్డాడు.

"ఇదిగోండి అమలగారూ, మల్లెపూలు తెచ్చాను.." తాను తెచ్చిన పూల పొట్లాం అందించాడు.

"ఒక్క క్షణం వుండండి. మల్లెపూలు పెట్టుకుని వస్తాను.." అంటూ బెడ్‌రూమ్ కేసి నడిచింది, అమల.

వాతావరణం అనుకూలంగా వుప్నందుకు, మురిసిపోతున్నాడు నరసింహం.

అమల, క్షణంలో తిరిగొచ్చింది.

"కూచోండి డియర్.." అన్నాడు, సోఫాలో తన పక్కనే చోటు చూపిస్తూ.

అమలకి వొళ్ళు మండిపోతోంది. కాని, బైట పడ్డంలేదు. "దొంగచాటుగా నాతో సరసాలు జరపడానికొచ్చి, యింకా ఆ గౌరవ సూచకమైన సంబోధన లెందుకండీ.." అంది.

"ఔను. అదీ నిజవే డియర్.. కూచో.. నీ అందానికి దీటుగా నీ తెలివితేటలున్నాయి సుమా!"

అమల సోఫాకి ఓ అంచున కూచుంది.

"మన మధ్య యింత దూరం సహించలేను డియర్..." అంటూ చేయి పట్టుకోడానికి ప్రయత్నించాడు, నరసింహం.

అమల చేతిని వెనక్కి తీసుకుంది.

"ఎవరైనా చూస్తారండీ! మా ఆయన వచ్చినా వచ్చేస్తారు" కంగారు నటిస్తూ అంది.

"ఏం భయం లేదు డియర్. మీ ఆయన వచ్చినా, యేమీ అనడు. మొన్ననామధ్య నా సమక్షంలో అతని ప్రవర్తన గమనించే వుంటావు. మీ ఆయనకి కావల్సింది ప్రమోషను.. కవకవర్షం కురిపించే మంచి 'సీటూను" ముసిముసిగా నవ్వుతూ అన్నాడు, నరసింహం.

"అలాగా! అయితే, మా ఆయన కోరికలు మీకు తెలుసునన్న మాట!"

"తెలుసు. బాగా తెలుసు. ఈ విషయంలో నా ప్రాణాలు తోడేస్తున్నాడు."

"అయితే, ఆయన కోర్కెల్ని యెప్పుడు తీరుస్తారు?"

"ఏముంది? వారం పది రోజుల్లో మంచి సీటుకి బదిలీ చేస్తున్నాను. అది, బంగారు గుడ్లు పెట్టే సీటు. అది అందరికీ దొరకదు. ప్రమోషను మరో నెల రోజులలో!!

"అంటే, మా ఆయన లాంటివారికే యిటువంటి అవకాశాలు దొరుకుతాయన్న మాట?"

"ఔను మరి! అందరికీ యిటువంటి ఛాన్సులు రావు కదా?"

"మరైతే, ఓ ప్రశ్న వేసేదా?"

"తప్పకుండా వెయ్యి. మనిద్దరమే యీగదిలో వున్నాం. మనలో మనకి అరమరికలేంటి? వెయ్యి ప్రశ్న.." ధీమాగా అన్నాడు.

"మీకు యీ ఆఫీసరుగిరీ వచ్చి యెన్నాళ్ళయ్యింది?"

"ఓస్. ఇదా ప్రశ్న? నాలుగేళ్ళు దాటింది.."

"అయితే, నాలుగేళ్ళ క్రితం మీ ఆవిణ్ణి మీ బాస్ దగ్గరికి పంపిస్తేనే వచ్చిందా యీ ప్రమోషను?" సూటిగ అతని మొహంలోకి చూస్తూ అంది.

నరసింహంకి షాక్ తగిలినట్టయ్యింది. అతనికి కళ్ళు తిరిగినయ్.. ఒక్కసారి. ఇటువంటి యెదురు దెబ్బ తగుల్తుందని అతనూహించలేదు.

"నాన్సెన్స్.. ఏవిటా ప్రశ్న? నేను నా తెలివితేటలు, కృషి ద్వారా పైకొచ్చాను..." కంగారుపడుతూ అన్నాడు.

అమల, అతనికేసి తీక్షణంగా చూసింది. "అది అబద్ధం! మీకు ఆ అలవాటుందనేగా, యిప్పుడీ అవకాశం కోసం అర్రులు చాస్తున్నారు?" కోపంగానే అంది.

నరసింహంకి, వొళ్ళు మండిపోయింది. అయితే, పరిస్థితి సున్నితమైనదని గ్రహించి, తమాయించుకున్నాడు. "చూడు అమలా, పిచ్చి పిచ్చి ప్రశ్నలు వెయ్యకు. మీ ఆయనకి పట్టబోయే అదృష్టానికి అడ్డు తగలకు. ఇటువంటి అవకాశం అందరికీ రాదు. నా కౌగిట్లోకి వచ్చేయ్.. మీ ఆయన్ని వరించబోయే అదృష్టాన్ని ఆహ్వానించు... మళ్ళీ రాదు యీ అవకాశం.. రా.." అంటూ ఆమెకి దగ్గరగా జరిగి, ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

అంతే! అతని చెంప ఛెళ్ళుమంది. ఉగ్రరూపం దాల్చిన అమల కాళికాదేవిలా కళ్ళెర్రచేసి, సర్రున లేచింది. "రాస్కెల్! మా ఆయనకి బుద్ధి లేకపోతే, యింత వయసొచ్చిన నీకు బుద్ధి లేకపోయిందా? నువ్వు మనిషివి కావూ? నీలో మానవత్వం లేదూ? నాలాంటి కూతుళ్ళు వుండాల్సిన నీకు, నేను కావల్సి వచ్చానా? త్రాష్టుడా? మళ్ళీ యెప్పుడైనా యిటువంటి పిచ్చి పిచ్చి వేషాలు వేశావంటే, నిన్ను సర్వనాశనం చేస్తాను.... అండర్‌స్టాండ్... నీకు తెలుసా, మన సంభాషణంతా టేప్‌లో రికార్డయింది. నేను వూరికనే బెడ్‌రూమ్‌లోకి వెళ్ళలేదు..." అంది, ఉద్రేకంగా.

నరసింహంలోని కామోద్రేకం, సరసలాలస, ఒక్కసారి జీరో డిగ్రీకి దిగిపోయాయి. పిచ్చివాడిలా చూశాడు. "టేపు వేశావా?" మతిపోయినవాడిలా అడిగాడు.

"ఔను. నీలాంటి వాడికి, అదే తగిన శాస్తి. నీ వెధవ గుణాల్ని నలుగురికి చాటితేనే గాని నీ రోగం కుదర్దు..."

"అమ్మా అమలా.. తప్పయ్యింది. లెంపలేసుకుంటున్నాను. ఆ కేసెట్టు యిచ్చేయమ్మా! మరెప్పుడూ మీ యింటి ఛాయలకే రాను... నా మాట నమ్ము. బుద్ధొచ్చింది" కత్తివేటుకి నెత్తురు చుక్క లేదు.

నరసింహాన్ని ఆ పరిస్థితిలో చూసి, ఓ పక్క నవ్వొస్తోంది, అమలకి. కాని, నవ్వలేదు. గంభీరతని మెయిన్‌టెయిన్ చేసింది.

"ఇప్పుడు తెలిసొస్తుందాండీ? కంగారు పడకండి.. కేసెట్టు యిచ్చేస్తాను. కాని, యిప్పుడు కాదు. మా ఆయనకి మంచి సీటులో వెయ్యండి... అతణ్ణి ప్రమోట్ చెయ్యండి. ఇది బ్లాక్‌మెయిల్ అనుకునేరు.. కానే కాదు.. మీ కిది తగిన శిక్ష. అవయ్యాక, కేసెట్టు తీసుకెళ్ళండి. మరో విషయం. ప్రతీకార చర్యగా మా వారికి యే విధంగానైనా అపకారం తలపెట్టారో, కేసెట్టుని పేపరు వాళ్ళకి అందజేస్తాను. అర్థమయ్యిందా? ఆడదంటే, యేంటనుకున్నారు? విలాస వస్తువనుకున్నారా? కానే కాదు.. కొండొకచో ఆదిశక్తిగా మారుతుందని గుర్తుంచుకోండి. వెళ్ళండిక...నలుగురూ చూడకముందే వెళ్ళండి. మరెప్పుడూ యీ యింటి ఛాయలకు రాకండి" గర్జిస్తూ అంది, అమల.

నరసింహం ఆపాద మస్తకం వణికిపోతూ, ముచ్చెమటలు పోశాయి. జేబులోంచి రుమాలు తీసుకుని, మొహం ఒత్తుకున్నాడు.

"అమ్మా అమలా! బుద్ధొచ్చిందమ్మా! వస్తాను... అబ్బే... వెళ్తాను.. మళ్ళీ రాను.." లెంపలు వాయించుకుని, బైటికి నడిచాడు, నరసింహం. వెనుదిరిగి చూడకుండానే స్కూటర్ స్టార్ట్ చేశాడు.

అమలకి నవ్వాగింది కాదు... నిండుగా నవ్వుకుంది. బెడ్‌రూంలోకి వెళ్ళి టేప్ రికార్డర్ ఆపేసి, కేసెట్టు తీసేసింది.

* * *

ఆ రోజు రాత్రి నరేంద్ర కడుపు నిండా చీవాట్లు తిన్నాడు. అయినా నోరెత్తలేకపోయాడు. అయితే, అమల సాధించిన విజయాన్ని హర్షించకుండా వుండలేకపోయాడు. ఆడది అనుకోవాలే కాని, సాధించలేనిదేం లేదనుకున్నాడు.

* * *

రెండు రోజుల్లో నరేంద్ర సీటు మారింది. నరేంద్ర ప్రమోషను కోసం రికమెండ్ చేశాడు, నరసింహం. ఆఫీసులోని స్టాఫంతా అచ్చెరువందారు... కారణం యెవ్వరికీ తెలీదు.

నరసింహం జీవితంలో యెంతో మార్పు వచ్చేసిందిప్పుడు.

ఇదంతా గుర్తుకొచ్చినప్పుడంతా అమల పగలబడి నవ్వుకుంటుంది.

# పాపకు నాన్న

తెన్నేటి సుధ, Hyderabad, AP

"ఏమండీ!..." శకుంతల పిలుపుకు రామారావు గారిలో కదలికలేదు.

ఆవిడ మళ్ళీ పిల్చింది.

భారంగా కళ్ళెత్తి చూశారాయన.

స్వరం తగ్గించి అంది " ఏమండీ! డాక్టర్ చెప్పింది రమ్యకు నెలతప్పిందని..." ఉలిక్కిపడ్డారు రామారావుగారు. ఈసారి మాట్లాడలేదు. శూన్యంలోకి చూస్తూ ఉండిపోయారు.

"విన్నారా?" అని శకుంతల మళ్ళీ అడుగుతున్నప్పుడు ఆమె స్వరంలో కంపన.... "మన బ్రతుకిట్లా బజార్న పడుతుందనీ, దాని జీవితం నట్టేట్లో మునుగుతుందనీ, కల్లో కూడా అనుకోలేదండీ!.. ఇప్పుడేంచేద్దామంటారు?" ఆమె కళ్ళల్లోంచి నీళ్ళు జలజలారాలిపోతున్నై.

"చేసేదేముంది. వెంటనే అబార్షన్ చేయిద్దాం. ఆ డాక్టరే చేస్తుందేమో కనుక్కో. ఈ విషయం నలుగురి నోళ్ళల్లో పడి నానేకంటే ముందే దాని కడుపులో పెరిగే పాపాన్ని అంతం చెయ్యాలి..." ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవలసివచ్చినందుకు రామారావుగారి గొంతేకాదు శరీరమంతా వణుకుతున్నట్టుంది.

ఒక్క క్షణం ఆగి మళ్ళీ అన్నాడు " ఎక్కువ ఆలస్యం చెయ్యొద్దు. వెళ్ళు ఏదో ఒకటి చెయ్యి....."

శకుంతల లోపలికి వెళ్ళింది.

రమ్య లోపలి గదిలో కూర్చుని ఉంది. ఆమె మొహం వాడిపోయింది. చేతిలో ఏదో వారపత్రిక ఉంది. కానీ కళ్ళు అక్షరాలను చదువుతున్నా మనసక్కడలేదు. శకుంతల రమ్య పక్కన వచ్చి కూర్చుంది. ఏమిటన్నట్లు తలెత్తి చూసింది రమ్య.

"రమ్యా! నాన్న అబార్షన్ చేయించుకొని రమ్మన్నారు. పద వెళ్దాం..." అంది.

రమ్య మాట్లాడలేదు.

"కదలవేం?" అని రెట్టించింది మళ్ళీ.

"నేను రానమ్మా!" అంది రమ్య అతినెమ్మదిగా.

అదిరిపడింది శకుంతల.

"రావా? ఎందుకని?" తీవ్రంగానే ప్రశ్నించిందామె.

"నేను పాపను కంటాను..." అంది మెల్లగా.

"నీకు మతి భ్రమించిందా? తెలివి ఉండే మాట్లాడుతున్నావా?..." కొద్దిగా ఆవేశంగా అడిగింది శకుంతల.

"అవునమ్మా! నేను బాగానే ఉన్నాను. నా నిర్ణయం మారదు..."

"ఏమిటే! నీకేమన్నా పోయేకాలం వచ్చిందా? జరిగిందానికే మేము కుమిలి కుమిలి ఏడుస్తుంటే ఆ పాపాన్ని మోసి ఇంకా పిల్లను కంటావా? నీకు సిగ్గులేదూటే?..."

"అమ్మా! నేను సిగ్గుపడేంతపని ఏం చేశాను? నేనేమన్నా వ్యభిచారం చేశానా? బోయ్‌ఫ్రెండ్స్‌తో తిరిగి తప్పుచేసి కడుపుతెచ్చుకున్నానా? నేనేం తప్పు చేశానని సిగ్గుపడాలి? "

"హవ్వ!.." అని నోరు నొక్కుకుంది శకుంతల, "ఇంకా గొంతెత్తి మాట్లాడుతున్నావా, ఎప్పుడైతే నీ శీలం పోయిందో ఆనాడే నీకీ సంఘంలో తలెత్తుకు తిరిగే అర్హత పోయింది. తప్పు నీ వల్ల జరక్కపోయినా ఈ సమాజంలో నీవు దోషివే.."

"అందుకని నువ్వు ఏంచేస్తావమ్మా! నా కడుపు తీయించి, నా బిడ్డ పవిత్రురాలు, అమాయకురాలు అని చెప్పి ఇంకోడికి ముడి వేస్తావా? అది న్యాయమా?.."

"న్యాయాన్యాయాల గురించి మాట్లాడుతావేమిటే వెర్రి మొహమా? నీ జీవితం గురించి ఆలోచించవే. అసలు నీ మాటలు వింటుంటే నాకు గుండెల్లో దడవస్తోంది. ఈ మాట మీ నాన్నకెట్లాచెప్పాలో..."

రమ్య మాట్లాడలేదు.

అప్పటికే రామారావుగారు ఈ సంభాషణ వింటున్నాడు గుమ్మంలో నుంచుని. ఆయనకి మనసులో ప్రేమ ఉన్నా సౌమ్యత తక్కువ.

"రమ్యా, లేచి అమ్మతో వెళ్ళు" అన్నాడాయన ఆజ్ఞాపించే ధోరణిలో.

రమ్య లేవలేదు, కానీ ఒక్క క్షణం ఆగి అంది, "నేను ఉద్యోగంలో చేరి నా కాళ్ళమీద నేను నిలబడుతాను – దయచేసి నన్నెవరు బలవంతం చెయ్యొద్దు" ఆమె చిన్నగా మాట్లాడినా స్థిరంగా అంది.

"వీల్లేదు. నువ్వు ఆ తరువాత ఏం చేసుకున్నా ముందుగా అబార్షన్ చేయించుకున్నాక చేసుకో... ఇది మాత్రం తప్పదు." కరకుగా అన్నాడు.

"లేదు నాన్నా! నేను తప్పుచెయ్యలేదు. నా కడుపులో ఊపిరి పోసుకుంటున్న పాపకూడా తప్పు చెయ్యలేదు. కాబట్టే నేను పాపను కంటాను..." అంది రమ్య.

"ఆ పాపకు తండ్రెవరని చెప్తావే! నీ భవిష్యత్తు గురించి ఎన్నో ఆశలు పెట్టుకున్న మమ్మల్నెందుకిట్లా ఏడిపిస్తావే..." శకుంతల నెత్తి కొట్టుకుంది.

"రేపటిలోగా నువ్వు మనసు మార్చుకుని డాక్టరు దగ్గరకు వెళ్ళాలి. అర్థమైందా? నువ్వు చిన్నదానివి. ఈ కరకు ప్రపంచంలో నువ్వు బతకలేవు...." తీవ్రంగా హెచ్చరించి ఆయన బయటికి వెళ్ళిపోయాడు.

కొరకురానికొయ్యలా ఉన్న రమ్యను చూసి శకుంతల నిట్టూర్చి లోపలికి వెళ్ళింది.

రమ్య హృదయంలో ఎన్ని సుడిగుండాలు చెలరేగుతున్నాయో! తన ప్రమేయం లేకుండా జరిగిందానికి ఈ సమాజంలో తనెందుకు శిక్ష అనుభవించాలో అర్థం కావడంలేదు. ఎప్పుడూ ఒంటరిగా వెళ్ళని తాను ఆవేళ తన స్నేహితురాలు బర్త్‌డే పార్టీ ఇస్తే వెళ్ళింది. వచ్చేటప్పుడు కాస్తలేటయింది. రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నై. వస్తున్న ఆటో మధ్యలో ఫెయిలయింది. ఆటోవాడు ఏదో రిపేర్ చేస్తున్నాడు. ఆ పక్కనుంచి స్కూటర్ మీదపోతున్న ఓ వ్యక్తి స్కూటర్ ఆపి రమ్య ఒంటరిగా ఉందని గుర్తించి అన్నాడు. "ఏమండీ, ఆటో ట్రబుల్ ఇచ్చినట్లుంది. మీరు రండి. ఎక్కడ డ్రాప్ చెయ్యాలో చెప్తే చేస్తాను." చాలా మర్యాదగా అడిగాడతను. ఆ సమయంలో అంతకన్నా చెయ్యగలిగిందేమిటో తెలియక స్కూటరెక్కింది.

ఆ తరువాత అంతా రెప్పపాటులో జరిగినట్లు జరిగిపోయింది. అతను సంస్కారం ముసుగు విసిరి అవతల పారేసి ఇళ్ళు తక్కువ ఉన్న ఓ సందులోకి తీసుకువెళ్ళి ముక్కుదగ్గర ఏదో వాసన చూపించాడు. అంతే అత్యాచారం జరిగిపోయిన ఎప్పటికో లేచింది రమ్య. జరిగింది తల్చుకుంటే ఏడుపువచ్చింది. ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. మెల్లగా లేచి రోడ్డుమీదకు వచ్చి ఒక ఆటో పట్టుకుని యిల్లుచేరింది.

తల్లి అనుకుందట – రాత్రి ఫ్రెండ్ ఇంట్లో ఉండిపోయిందేమోనని! కాదు – పిల్ల మీద అత్యాచారం జరిగి పోయిందని తెలియగానే పెద్దగా ఏడవడం మొదలుపెట్టింది. రమ్యకు కూడా ఏడుపు వచ్చింది. ఈ గొడవకు చుట్టుప్రక్కలవాళ్ళు అడగడం, ఏమీలేదని చెప్పినా గుసగుసలాడుకోవడం – నిముషాలమీద ఈ వార్త దావానలంలా వ్యాపించింది.

అవసరానికి ఆదుకోని ఈ సమాజంలో వ్యక్తులు అవసరం లేకపోయినా రాళ్ళువేస్తారు. ఎంత దాచిపెడదామనుకున్నా రమ్య జీవితంలో పడిన మచ్చ అనేకమంది దృష్టిలోకి వచ్చింది. అంతా ఆమె వైపు చిత్రంగా చూడడం– రకరకాల ప్రశ్నలతో, ఏం జరిగింది, ఎట్లా జరిగింది అంటూ రమ్య తల్లిదండ్రులను ఒక్క తీరుగా ప్రశ్నలతో వేధించడం – అనేది తగిలిన గాయాన్ని రేపుతూ సలుపుతూనే ఉన్నారు.

అసలే పరిస్థితి ఇట్లా ఉంటే పుండుమీద కారం చల్లినట్లు రమ్య నెల తప్పడంతో ఇల్లంతా విషాదంతో నిండిపోయింది. పోనీ రమ్యకు అబార్షన్ చేయిద్దామనుకుంటే మూర్ఖురాలిలాగా దానికి ఒప్పుకోదు.

కూతురి పరిస్థితి బాగులేనందుకు దగ్గరకు తీద్దామనుకున్నా ఆమె మొండితనానికి శకుంతలకూ, రామారావుకూ, మనసుతో పాటు ఒళ్ళు

మండిపోతూంది. దాంతో ఆమెమీద తిట్లదాడి మొదలైంది. బ్రతిమాలి బుజ్జగించే ఘట్టం పూర్తవడంతో వాళ్ళకిది తప్పలేదు.

అయితే వాళ్ళెంత తిడితే ఆమె అంత బిగుసుకుపోతోంది. పాపనుకని లోకాన్నెదుర్కోవాలన్న పంతం ఎక్కువైంది రమ్యలో.

"ఆ పాపపుసంతానానికి తండ్రి ఎవరని చెబుతావ్ దౌర్భాగ్యురాలా?..." ఇవి తల్లి దీవెనలు.

రమ్య మౌనాన్నే ఆశ్రయించింది.

"నీలాంటి నీచురాలికి నా ఇంట్లో స్థానంలేదే..." ఆవేశంలో తండ్రి పరుషవాక్కులు.

పక్క ఇంట్లో ఉంటున్న స్వామి దంపతులకు ఈ కుటుంబంతో పెద్ద సాన్నిహిత్యం లేకపోయినా రమ్య నడవడి, ఆమె అతిమంచితనం, సౌమ్య స్వభావం బాగా తెలుసు. రమ్యకు జరిగిన అన్యాయానికి ఆ భార్యాభర్తలు చాలా బాధపడ్డారు. అప్పుడప్పుడు రమ్యను తమ ఇంటికి పిల్చి ఊరడించడంతో ఇంట్లో పొందే బాధకు కొంత ఉపశమనం దొరికేది.

స్వామి అనేవాడు, "అమ్మా! రమ్యా! నీ మనసు మంచిది. నీకు మంచే జరుగుతుంది. నిన్ను అర్థం చేసుకునే హృదయం లేకపోవడం ఎదుటివారి తప్పు..."

ఆయన ఆప్యాయతకు రమ్య కళ్ళు చెమరుస్తూనే ఉంటై. ఇంట్లో కరువైన ప్రేమను పొందడానికి తన సమయాన్ని ఎక్కువగా వాళ్ళింట్లో గడపడం మొదలుపెట్టింది రమ్య.

రమ్యకు నెలలు నిండుతున్నకొద్దీ శకుంతలకు, రామారావుకు కడుపుమండిపోతోంది. ఓ దారినపోయే దౌర్భాగ్యుడి అంశను తమ పిల్ల ఇట్లా మోసి తమ వంశప్రతిష్ఠను మంటగలపడం సహించరాని విషయంగా ఉంది.

రమ్య కనే సమయానికి ఈ రెండు కుటుంబాలవారు ఆమెను హాస్పిటల్లో చేర్చారు. ఆడపిల్ల పుట్టింది.

ఆ పాపను చూసుకున్న రమ్య చాలా ముచ్చటపడింది. గుండెలకు హత్తుకుంది. కానీ శకుంతల తలతిప్పుకుంది.

మళ్ళీ యుద్ధం మొదలైంది. "ఇప్పటివరకూ జరిగింది చాలు. ఇప్పుడైనా మేము చెప్పినమాట విను. ఆ పిల్లను అనాథశరణాలయములో చేరుద్దాం..." అంది శకుంతల ఆ పసిపిల్లను చిరాగ్గాచూస్తూ. కూతురు తనమాట వింటుందనే నమ్మకం ఆమెకులేదు. అయినా తన ప్రయత్నం తాను చెయ్యాలికదా!

"అమ్మా! పుట్టింది నీ మనుమరాలు. ఇది నిన్ను అమ్మమ్మను చేసింది. ప్రేమగా చూసుకో అమ్మా! జరిగింది మర్చిపో....."

"ఛీ! మాట్లాడకు. జరిగిందానికి కుళ్ళి కుళ్ళి నేనేడుస్తూంటే నువ్వేమో మనవరాలు, నేను అమ్మమ్మ అంటావా? పైగా మరచిపోవాలా? ముందు ఈ శనిగ్రహాన్ని వదిలించుకో. ఆ తరువాతే నీతో సవ్యంగా మాట్లాడేది...."

రమ్య నిట్టూర్చి ఊరుకుంది. అమ్మమాట పెడచెవిని పెట్టి పాపను తీసుకునే ఇంటికి వచ్చింది.

ఇంట్లో ఎవరు ఆ పాపను కన్నెత్తిచూడలేదు. పక్కింటి స్వామిభార్య రేవతి మాత్రం అమితంగా ముద్దుచేసింది. ఎత్తుకుంటుంది. నీళ్ళుపోస్తుంది. ఆడిస్తుంది. ఇప్పుడు స్వామి రమ్యను కూతురుకంటే అధికంగా ఆదరిస్తున్నాడు. వాళ్ళ సంస్కారానికి, మంచితనానికి ఆమె మ్రొక్కని రోజులేదు.

నీ భవిష్యత్తేమిటమ్మా?..అని రేవతి ప్రశ్నిస్తే ఈ చిన్నారిపాపే నా భవిష్యత్తు అత్తమ్మా! ఉద్యోగం చేసుకుని దాన్ని పోషిస్తాను... అంది.

ఆ వేళ----

స్వామి ఇంట్లో అందరూ హడావుడిగా ఉన్నారు. ఇన్ని రోజుల్నించి బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్న సంజయ్‌కి హైదరాబాదుకు ట్రాన్స్‌ఫర్ అయింది. అతను అప్పుడప్పుడు వస్తూపోతూండడంవల్ల రమ్యకు కూడా కొద్దిగా పరిచయం ఉంది. ఆమెకు జరిగిన అన్యాయం కూడా అతనికి తెలుసు.

హైదరాబాదులో ఉండేందుకు వచ్చిన సంజయ్ ఇంట్లో అందరితోబాటు తమ కుటుంబసభ్యురాల్లా ఉన్న రమ్యను కూడా చిరునవ్వుతో పలుకరించాడు.

రమ్య ఒళ్ళో ముద్దులొలుకుతున్న చిన్నారిపాపను ఎత్తుకుని ముద్దులాడాడు. ఆ పాప వాళ్ళందరి జీవితంలో చిరుదివ్వెలా నవ్వులతోనే కాంతి నింపుతోంది.

రమ్యకూడా ఖాళీగా ఉండకుండా ఓ స్కూల్లో టీచరుగా జాయినయింది.

**************

బాధలు, కష్టాలూ, సుఖాలు, ఆనందాలు కలబోస్తూ కాలచక్రం కదలిపోతోంది.

పాపకు రెండున్నర సంవత్సరాలు నిండగానే స్కూల్లో చేర్చడానికి మంచి కాన్వెంట్ స్కూల్ నుండి అప్లికేషన్ తీసుకువచ్చింది రమ్య. అన్ని కాలమ్స్ పూర్తి చేసి తండ్రిపేరు రాయవల్సివచ్చినచోట – ఏంచేయాలా అని పేపరు మీద పెన్ను పెట్టి ఆలోచిస్తూకూర్చుంది.

సంజయ్ ఆఫీసు నుంచి వస్తూ మౌనంగా కూర్చున్న రమ్యను చూసి పలుకరిస్తూ, " ఏమిటీ సమస్య?" అన్నాడు.

రమ్య మాట్లాడలేదు. ఆమె ముందు టేబుల్ మీద ఉన్న ఫారమ్ తీసి చూసి చదివి ఖాళీగా ఉన్న కాలమ్స్ రెండూ నింపి ఆమె చేతికి ఇచ్చాడు.

అది చదువుకున్న ఆమె మనసులో చెలరేగిన భావాలతో మనస్సు, మనస్సుతో పాటు నయనాలు, ఆర్ద్రమయినై. చెడు ఒకటేకాదు మంచితనానికి మచ్చుతునకలు ఉన్నాయనుకుంటే రమ్య కళ్ళు ఆనందంతో వర్షించినై.

పాప పేరు – పవిత్ర.

తండ్రి పేరు – సంజయ్

నీ ఋణం ఎట్లా తీర్చుకోవాలి. సంజయ్ నేను నీకేమివ్వగలను? పతితగా ముద్రపడ్డ నన్ను నీరు ఆదరించడమే మహద్భాగ్యం అనుకుంటే, నా కోసం ఇంత త్యాగమా?... మనసులో అతని మీద అభిమానవర్షం కురుస్తోంది.

సంజయ్ మొహం కడుక్కుని తువాలులో తుడుచుకుంటూ ఆ రూమ్‌లోకి వచ్చాడు.

"సంజయ్, మీరు మనిషికాదు. నిజంగా దేవుడు. మీలాంటి వ్యక్తిని కన్న మీ తల్లిదండ్రులు ధన్యులు..." ఆమె ఉద్వేగంగా సంజయ్ రెండుచేతులు పట్టుకుని కళ్ళకు అద్దుకుంది.

"పొగడ్తలు నాకిష్టం ఉండవు రమ్యా! పాపకోసం, పాప భవిష్యత్తుకోసం నేనీపని చేశాను. సాటిమనిషిగా ఆ మాత్రం చెయ్యకపోతే మనిషిగా జన్మించడమే వృథా..."

రమ్య దృష్టిలో సంజయ్ మేరుపర్వతంలా పెరిగిపోయాడు. అతని ఔన్నత్యానికి, మంచితనానికి వెలకట్టే సాహసమే లేనట్టు అతన్ని ఆరాధనగా చూస్తుండిపోయింది. స్వామి, రేవతికూడా సంజయ్ చేసినపనిని హర్షించారు.

స్కూల్లో పాప ఇంటర్వ్యూకి తలితండ్రులిద్దరూ రావాలన్నారు. అడగకుండానే సంజయ్ రమ్యతో నడిచాడు పవిత్రకు తండ్రిగా.

మంచి ఉద్యోగస్తుడు, అందమైనవాడు, అంతకంటే అందమైన మనస్సున్న సంజయ్ తన భవిష్యత్తుకంటే తండ్రిలేని ఆ పాపకు తండ్రిగా, సమాజం దృష్టిలో రమ్యకు భర్తగా తన మంచితనం నీడలో చోటిచ్చాడు.

ఆలోచనలో ఉన్న ఆ ఇద్దరి మధ్యకూ వచ్చిన పవిత్ర సంజయ్ కాళ్ళకు చుట్టుకుని అంకుల్ అంది.

సంజయ్ పాపను ఎత్తుకుని "అంకుల్ కాదమ్మా! నాన్న,... నాన్న... నన్ను నాన్నా అని పిలువు" అంటూ ముద్దుపెట్టుకున్నాడు.

"నాన్నా!...నాన్నా!....నాన్నా! ..." అని పదేపదే ముచ్చటగా అంటూంటే తన పట్టుదల, ఆత్మవిశ్వాసానికి తగినఫలితం దొరికినట్లుగా, సంజయ్ మంచితనాన్ని మరీమరీ తల్చుకుంటూ, కన్నీటిపొరల మధ్య తండ్రీ కూతురు కాని, తండ్రీకూతుళ్ళను చూస్తుండిపోయింది రమ్య. (సమాప్తం)




# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
ESTATE TAXES TOO

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220

Seminars on Taxes, Insurance, Pension & Estate Taxes
CALL FOR CONVENIENT LOCATIONS



# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# లవ్ లెటర్

"పోస్ట్, పోస్ట్" అని అరుస్తూ బయటకు వసుగెత్తి. ఇన్‌లాండ్ లెటరు తెచ్చింది పదో తరగతి చదువుతున్న పసిహేవేళ్ళ సరిత.

రాధమ్మ "ఎవరికే? ఎక్కడి నుంచే" అని వంటింట్లోనుంచే దీర్ఘం తీసింది సరిత వంటింట్లోకి దారితీసింది

"అక్కకే.విజయవాడనుంచి వచ్చింది" "ఎవరు రాశారే?" "ఎవరోనే. పిహెచ్. పద్మనాభరావంట" రాధమ్మలో అలజడి. కంగారు బయలుదేరాయి. "నీ మొఖం సరిగ్గా చదివేడస్తే. ఎవరికా ఉత్తరం?" "చెబుతుంటే వినవేం? అక్క పేరు నాన్న పేరు ఊరు పేరు చివరికి పిన్‌కోడ్ కూడా సరిగానే ఉన్నాయే" రాధమ్మ ముఖంలో రంగులు మారాయి. కోపంతో ముఖం జేవురించింది. "లెటర్ చించి చదవ్వే.ఏముందో" "అమ్మో ఇంకేమన్నా వుందా అక్క చంపేస్తుంది!" "ఏడ్చావులే చదువు చదవకపోతే ఇప్పుడే నిన్ను చంపేస్తా- అక్కడ కొంపలంటుకుపోతుంటే మధ్యలో నీగొడవ ఏంటి?మర్యాదగా చదువు." మనసులో లెటర్‌లో ఏముందో తెలుసుకోవాలనుకొన్న సరితకు చక్కని ఛాన్స్ చిక్కింది లెటర్ చించి చదవటం మొదలుపెట్టింది.

డియర్ సరూ!

నామీద నీకెందుకంత కోపం? ఎంత కోపమైనా మరీ అంత కోపమా? కనీసం ఒక ఉత్తరం ముక్క కూడా వ్రాయలేదు నెల నుంచి నీవులేకపోతే నేనెలా బ్రతకగలను? నీ వియోగం నేనెలా సహించగలను? నేను చేసిన చిన్న తప్పుకు ఇంత పెద్దశిక్ష విధిస్తావా? నాకు చెప్పాపెట్టకుండా నన్నొదిలేసి వస్తావా? అప్పుడే మనిద్దరి మధ్యా ఉన్న స్నేహానుబంధం. ప్రేమ. అనురాగం. ఆప్యాయత అన్నీ మరిచావా?

మన జీవితంలో మరపురాని "పెళ్ళి రోజు"ను మరచిపోయావా?ఆరోజు మనమేమి బాసలు చేసుకొన్నాం? కలకాలం చిలకాగోరింకల్లాకలసిఉండాలని ఎన్నెన్నో ప్రమాణాలు చేసుకొన్నాం అవన్నీ మరిచావా?

ఇంకా మన జీవితంలో ఎన్నో మరువలేని మరపురాని సంఘటనలు.... అవన్నీ నా మనసులో చెరగని ముద్ర వేశాయి. తలచుకుంటే బాధిస్తున్నాయి. అవన్నీ తేలికగా మర్చిపోగలవా?

ఇప్పుడు కూడా క్షమాపణఅడుగుతున్నా. ప్లీజ్ నన్ను క్షమించవూ! ఇంకెప్పుడూ "చారు"తో మాట్లాడనుగా. నన్ను క్షమిస్తావు కదూ?

నీ లెటర్ కోసం వేయి కళ్ళతో ఎదురు చూసే

నీ

పద్మనాభరావు

ఇక వంటింట్లో వుండలేక హాల్లోకి వచ్చి కుర్చీలో చేరగిలబడింది రాధమ్మ. దీనికి తోడు ఉదయాన్నే కోర్టు పనిపై విజయవాడ వెళ్ళిన శ్రీవారు మధ్యాహ్నమౌతున్నా తిరిగి రాకపోవడంతో ఆమె ఆందోళన తారాస్థాయికి చేరుకుంది. ఇటు కూతురు జీవితం అటు భర్త పరువు ప్రతిష్టలు.

అప్పుడే వచ్చిన రాఘవయ్యగారికి రాధమ్మనాస్థితిలో చూసేసరికి మనసులో ఏదో కలవరం బయలుదేరింది. ఆయన్ను చూసిందో లేదో. ఆమెలో గూడుకట్టుకున్న దుఃఖం ఒక్కసారే పెల్లుబికింది. "నేను చెబితే వినరు ఇక్కడ చదివిన చదువులు చాల్లే అంటే వినకుండా ఏంటో పెద్ద కలెక్టరౌతున్నట్లు విజయవాడలో నెలకు ఐదొందలు తగలేసి చదివిస్తున్నారు. చివరకు అదేం చేసిందో చూశారా! ఎవడినో పెళ్ళి చేసుకొని. పైగా వాడికొదిలేసొచ్చింది.అండి" అని లెటర్ ఆయనకిచ్చింది.

రాఘవయ్యగారికి ఇద్దరూ ఆడపిల్లలే. సరోజ సరిత. సరోజ ముద్దుల కూతురు. ఆమె అంటే ఆయనకు ఆరో ప్రాణం తన కూతురిలా చేసిందంటే ఆయనకేమి చేయాలో తోచలేదు. పెళ్ళి చేసుకొంటే చేసుకుంది. వాడిని వదిలేసి రావడమెందుకు? వాడి కులగోత్రాలేంటో? ఇక పరువేమౌతుందో? ఈ విధంగా సాగిపోతున్నాయి ఆయన ఆలోచనలు. ఇంతకీ ఎవరూ భోజనాలు చేయలేదు. ఎవరి రూమ్‌లో వారు ఆలోచనలతో సతమతమౌతున్నారు సరితకు ఈ వాతావరణం చాలా బాధకలిగించింది. అక్కపై చెడ్డకోపమొచ్చింది

అంతలో సరితను పెద్దగా పిలచి రాఘవయ్యగారు "దాని టేబుల్‌పై పడెయ్" అని కోపంగా లెటర్ విసిరేశారు. దానిని తీసుకెళ్ళి యథావిధిగా అతికించి.టేబుల్‌పై చక్కగా కనబడేటట్లు పెట్టింది.

సాయంకాలమైంది. స్నేహితురాలింటికెళ్ళిన సరోజ తిరిగి వచ్చింది. ఇంట్లో మౌనవ్రతాలు ఆమెకేమీ అర్థం కాలేదు. ఒక వేళ కోర్టులో ఓడిపోయారేమో అని అనుకొని మెల్లగా తన రూం కెళ్ళింది. లెటర్ చూచి. చించి చదివింది. వెంటనే రిప్లయి వ్రాయడం మొదలుపెట్టింది.

డియర్ పద్మనాభ్!

నీ లెటర్ అందింది. నీబాధ అర్థమైంది! నీకేకాదు. నాకుమాత్రం బాధగా ఉండదూ. మరి ఆ రోజు శారద ప్రక్కనే కూర్చొని దానితో ఎందుకు మాట్లాడావు? నీకెన్నిసార్లు చెప్పాను. దానితో మాట్లాడవద్దని. అట్లాంటి కొంపలుకూల్చేవాళ్ళతో మాట్లాడవద్దని నీకెన్నిసార్లు చెప్పాలి? దాని సంగతి నీకు తెలీదులే. ఇంక ఎప్పుడూ మాట్లాడవు కదూ! ప్లీజ్ నా మాట విను. ఇది మన మంచి కోసమే. వచ్చేఆదివారమే మీయింటికొస్తున్నా.

నీ తియ్యని సాన్నిహిత్యంకోసం ఉవ్విళ్ళూరే

ఎల్లప్పటికీ నీ సరూ.

ఎడ్రస్ వ్రాసి అతికించకుండా టేబుల్‌పై పడేసి. స్నానానికి వెళ్ళింది.

అక్క ఏం చేస్తున్నదో అని సరోజ రూమ్‌కెళ్ళిన సరితకి ఈ లెటర్ కనపడింది. ఇంకేం ఉపద్రవాలొస్తాయో అని భయపడి నాన్నకు చేరవేసింది లెటర్‌ని. అంతే అది చదివి మహోగ్రుడయ్యాడు. అప్పుడే స్నానంచేసి వచ్చిన సరోజను. "ఏమే నీ వింతపని చేస్తావని నేనెప్పుడూ అనుకోలేదే" అన్నారు. ఎప్పుడూ ఏమే అని సంబోధించని నాన్న ముఖం చూసేటప్పటికి సరోజ తెల్లబోయింది "ఏంటి? నేనేం చేశాను"అని గారాంగ అంది వెంటనే చెంప చెళ్ళుమంది.ఎన్నడూలేని ఈదెబ్బకు సరోజకు కాళ్ళ క్రింద భూమి కదలిపోతున్నట్లనిపించింది. అయినా మొండిధైర్యంతో "నేనేం చేశానని నాపై చెయ్యి చేసుకొన్నారు"అని అరచింది. "ఇంకేం చెయ్యాలే. నిన్ను చదివించినందుకు నా పరువు గంగపాలు చేశావే". నాన్న చేతిలో లెటరు చూసేటప్పటికిగాని లైటు వెలగలేదు సరోజకు వెంటనే చిరునవ్వుతో"అడ్రసు చూడండి నాన్నగారూ!" అన్నది ఆయన అడ్రసు చూడడానికి వెనుకకు తిప్పారు. "ఇన్‌లాండ్ లెటరును పి. హెచ్. పద్మిని. డాటర్ ఆఫ్...." ఈసారి తెల్లబోవడం ఆయనవంతయింది.

అంకితం నా ప్రియమైన దైవం "సాయి"కి

## నేటి కవిత

అలనాడు అల్లసాని పెద్దన
అమవసనిసి యని కవితల్లగ,
శార్దూలము, మత్తేభము,
కందము, గీతము, ఆటవెలది
ఆది, ఎన్నో నడకలున్న,
నగలున్న, కవికన్యను
తుక్కు, తుస్సు పదముల
వాడితే మని,
పరిహాసించిన తెనాలి కృష్ణుడు,
నేడు వెల్లివిరిసెడి, మనమల్లెడి
గద్య పద్యపు, గజ్జికవితల
చూచి, ఏమనునో,
ఇవిమాత్రము, ఉమ్మెతకాయ
తిని సెప్పిన, కవితలే యని
కౌగింతల, గిలిగింతల
కలిగించెడు, కవికాలమనే
అంటాడు,
ఇది కలికాలం గదా యని,
తన నవ్వుల మన వెంటనె వుంటాడు.

"–పద్మభూషణ్"
ఆచార్య తిరుమలరావు
*Hyderabad, India*




## నాన్ రెసిడెంట్

మీ వారు పెండ్లి అయినా ఇంట్లో వుండలేరా?

వుండలేరండి, ఎందుకంటే మా వారు చిన్నప్పటి నుంచి రెసిడెన్షియల్ కాన్వెంటులో రెసిడెన్షియల్ హైస్కూల్లో తరువాత రెసిడెన్షియల్ కాలేజీల్లో చదివారు. ఇప్పుడు ఆ అలవాటు మానమంటే మానుకోలేకుండా వున్నారు!

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.





**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# YOUTH PAGE

## AN OPINION FROM OUR YOUTH MEMBER

**"Nostalgia, for the way we had once been, and for the way the entire country had been: It was nostalgia that I had to battle."** **-- Bharati Mukherjee**

I hesitate to perpetuate the stereotype of the young Asian-American, "lost between two worlds." But I have always struggled to carve out an identity for myself, as an Indian and as a first generation Indo-American. My korean friends have active church groups; my Jewish friends spend years in Hebrew school and vacations on Israel kibitzes. Until college, I barely saw other young Indians outside of family parties.

I have never had the benefit of large, accessible Indian community. I was born in Nashville, Tennessee (that mecca of ethnic diversity) and lived there until I was eleven. For the last seven years I've lived in Randolph, New Jersey. There were five Indians in my graduating class of three hundred. Although the North Jersey Telugu families are fairly close, I never had contact with Indians of my own age on a daily basis. I suspect many first-generation Indo-Americans (Indian-Americans?) have had similar backgrounds.

My parents have tried to instill some "Indianness" in me. But this is too difficult a task for a single family to accomplish, with images of white bread America bombarding us from every direction. There are two forces that undermine my parents' efforts. First of all, I have never attempted to resist this onslaught of Western culture. I'm an English major, not pre-med, much to my parents' chagrin. I listen to REM, U2 and Sting - not Ravi Shankar. I eat more pizza than pulihara, and I seem to be spending more and more of my Saturdays at The Gap. Obviously, I am not suggesting we carve out a Little India in the middle of New Jersey.

Secondly, I have resented learning about India second-handed. The India my parents speak of is the one they themselves have not resided in for twenty five years. Friends often tell me non-resident Indian parents are stricter than their resident Indian counterparts; I find this claim easy to accept. India has changed since, 1967, the year my father came to the U.S., but my parents have not been there to change with it. They have given me an outdated impression of India, one I myself am incapable of correcting -- when I go to India there are limited opportunities for me to meet with people of my age. Most days are spent confined within the sun-baked walls of my uncle's house, my brother, my sole companion as we wait for our cousins to return from school. I develop rather formidable callouses on my fingers from playing carroms during my brief stays in India.

How do we combat this nostalgia? How can we better cater to the needs of a younger, Westernized Indian population? Perhaps we should begin by diversifying the voices found within Indo-American journals and magazines. Articles have traditionally been by middle-aged Indian immigrants (our parents). Youth sections have consisted of articles for youth or about youth, rarely by youth.

I hope publications such as this one will encourage contributions from younger writers. Essay contests may be well-intentioned, but adults designate the topics. Entries may reflect the kids' views on the topics, but the topics themselves may not necessarily represent issues that kids are concerned about. Sometimes topic questions are slanted -- I feel as though a specific, "appropriate" response is being elicited.

Questions are more important than answers. Let us question, free of the constraints of a pre-ordained topic. Read this article, then write your own. I would like this column to be an open invitation. I invite everyone to respond, criticize -- to communicate your ideas. Talk to your parents, your kids and your friends.

Resist the labels -- "Indian" vs "American" it's all too easy to close our minds this way. Don't be constrained by the obvious alternatives. For eighteen years I have felt isolated as an Indo-American, alienated from both Indians and Americans. I struggled to choose between two worlds, until I realized I don't have to. First generation Indo-Americans, were are not the "best of both worlds," but a world onto ourselves.

April, 1992

-- Sailaja Sastry
New Brunswick, NJ.



**FROM THE PRESIDENT.....**

Dear Members/Guests:

When we were returning from the Ugadi program on April 4, my wife commented that I was on "cloud nine." Due to my poor exposure to American slang, I imagined to be Narada walking in the clouds as shown in the Telugu movies. Anyway, the point was that many people told us that they enjoyed the program very much and that is what our Trustees, the artists and volunteers want to hear after working hard for the program. Here are the highlights of the program for those who could not join us:

It started with Ugadi Feast with *avial, vankaya pachadi, ugadi pachadi, pulihara, dosavakaya, sambar, samosa, jilebi, perugu, rice, chips and beverages*. We were proud to have maintained the tradition of home-cooked dinner after some discussions about catering vs. cooking. I thank Vardhani Ammanamanchi, Vijayalakshmi Balu, Bharati Bhavaraju, Rajeswari Boddapati, Vijaya Chalikonda, Saroja Ganapathi, Lakshmi Kalidindi, Vasundhara Kalasapudi, Nirmala Kocherlakota, Gowri Manikonda, Prabha Raghunath, Jyothi Rao, Shanthi Srikonda, Roja Thapi, Suneetha Vegesna, Padma Yadavalli and Ramana Yarraguntla for preparing and helping to serve dinner. In addition, there were many other volunteers who helped with serving and other arrangements. Some names we noted are: Sangeeta Abkari, Shasikala Abkari, Lavanya Appajosyula, Satya Ayyala, Padma Ayyala, Uma Ayyala, Hema Hari, Rama Hari, Chandu Malapaka, Komala Malapaka, Vijay Rao, Sharmi Patel, Rajam Venkataramam, Nita Vangeepuram ......there is no doubt we missed a several names because at one point in time so many children and adults came to help us that we lost track of who they were. We were extremely happy to observe this trend particularly the youth participation (even the boys helped, and I ignored someone's comment that they helped just to impress the girls who were also helping there.)

We have arranged a mini-exhibit primarily to display the 99 colorful front covers of the past Telugu Jyothi issues arranged by Bharati Bhavaraju. We had two posters of news paper clippings on Godavari Pushkaram event occurred in August 1991. The pushkaram information was sent by Srimathi Narumanchi Radha Bhavatarini, a life member from New Haven, Conn. in November 1991 but was not received in time for the Deepavali program. We also repeated the exhibit on Thyagaraja, Syama Sastry and Muthuswamy Dikshitar prepared by Usha Raghunath, Uma Roy, and Bharati Bhavaraju for our Trimurthy day on March 14.

More than 400 came to the function even though there were many other programs going on that day. I introduced the chief guest Sri V.V. Subba Rao, Head of Chancery, Office of the Counsel General of India, New York and his wife Srimathi Sarada, and started our business meeting. The purpose of the meeting was to give an opportunity to the members to bring up any issues of interest and concern. We kept it brief because the audience appeared more interested in the cultural program than the meeting.

The cultural program was conducted by Lakshminarayana Tangirala as MC. It started with a prayer song by Anuradha Srinivasan and song "Vacchindi Vasanthavela" by Gayatri Yadavalli, followed by dances -- a tap dance by Shilpa Gadiraju, a group dance "Gobbiyalo" organized by Usha Raghunath with Rama Ayyala, Vibha Balu, Aparna Kalidindi, Meena Kalidindi, Srivani Sridhar, and Leena Vangeepuram, "Pellade Theeralannaru" by Subhadra Ayyala, also organized by Usha Raghunath, "Madhura Madhura Venu Geetham" by Sailaja Cheruvu, and finally "Krishna Sabdam" by Preethi Ganapathi. Then we had the play "Americalo Oka Roju" organized by Surendra Chirra (he acted also) with participants Vamsi Atluri, Lata Ballem, Padmaja Bommareddy, Vinay Krishna, Preeta Kuchakulla, Chetan Pungoti, Anju Rao, Kishan Rao, Lakshmi Sharma, Ram Sharma, Srilatha Vuthoori, and Madhavi Vuthoori from the Morris County Telugu School. After the play, mementoes were distributed by Srimathi Sarada to the children participated in the above programs.

We then proceeded with the release of the 100th issue of Telugu Jyothi with Kidambi Raghunath, Editor of Telugu Jyothi since it started in January 1984, Prabha Raghunath, and TFAS Trustees on the stage. Sri V.V. Subba Rao released the special issue and congratulated all of us for the accomplishment. He also presented to Kidambi Raghunath a note from the Trustees who decided to give a copy machine as a TFAS gift for his endeavor. Dr. Raghunath thanked a number of people who worked with him in establishing Telugu Jyothi and requested members to read his editorial in the special issue (page 9) to appreciate the history of the magazine. This entire event was indeed very emotional to many of us who have been involved in the publication details of Telugu Jyothi each month.

On this occasion, we have given plaques to recognize the 1990-1991 TFAS Trustees who retired: Mahesh Saladi, Krishna Vemuri, Srilata Rao Shah, M.D.N. Rao, Ramana Munagala, and Satya Jasti.

The second half of the program continued with "Gajendra Moksham", one act play with Vidyasagar Ammu, Lakshmi Mallela, Ramanamurthy Mallela (also the director), and Durgaprasad Yenamandra. Then Prashant Kocherlakota acted in the mono action "Mayasabhalo Duryodhanudu" (Droupadi's contemptuous, insulting laughter from behind the screen when Duryodhana fell down was by Usha Raghunath). The final program was the drama "Illu Cheri Choodu" with Rama Hari, Sanyasiraju Kalidindi (also the director), Ramanamurthy Mallela, Madhusudanaraju Sayyaparaju, and Krishnamraju Vegesna. They were assisted from behind the screen by K.V.R. Chary (synthesizer), Ram Bhaskar (Tabla), Lakshminarayana Tangirala

(songs), Appajyosula Sathyanarayana and Yarraguntla Raghunatha Rao (conversations), and Venkata Hari and Avatapalli Prasad (other help).

Finally, Sri V.V. Subba Rao presented mementoes to the participants in the second half of the program. The memorable event concluded with a vote of thanks. We do not usually thank the TFAS Trustees but as the President, I was extremely happy with every one of the Trustees and the spouses for their hard work to make this program a great success. Nirmala coordinated the dinner arrangements with help from Prabha Raghunath and Bharati Bhavaraju, Sanyasiraju coordinated the cultural program with Krishnamraju helping in the drama, Satya, Srinivasa Rao, Kalpana and K.V. Rao took care the admission, membership renewals, and Telugu Jyothi distribution.

**Murty P. Bhavaraju**
**President-TFAS**




## సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు

తెలుగు కళాసమితి న్యూజెర్సీ, 'ఆంధ్ర జ్యోతి' నిర్వహించిన కథల పోటీ నుంచి 200 రూపాయల బహుమతి కి ఎంపికచేసిన 6 కథల తర్వాత సాధారణ ప్రచురణకుగాను ఈ 5 కథలను ఎంపిక చేశాము. వీటిని వీలువెంబడి ప్రచురిస్తామని మనవి.

1. శిక్ష —పేపపాటి చంద్రశేఖర్
2. ఓ పేయ్! —తాతా రమేశ్ బాబు
3. శ్రావణి —వాలి హిరణ్మయీదేవి
4. కొత్తవెలుగు —'తపతి'
5. అందమైన అనుభవం-ఎన్.రాఘవేంద్రరావు



The following was read by Dr. U. Gopala Rao at the 66th Birthday Party for Mr. Palanki Ramamohana Rao who is a Founder Member of TLCA and Life Member of TFAS and a respected citizen of Baltimore.

### A Birthday Roast and Toast

Happy Birthday tooo You
My dear Palanki Gaaaru
Happy Birthday tooo You

Twinkle twinkle my dear shining star
Often do I wonder what you really are
A warehouse of knowledge is your store
What you do with it all inside
I am not quite so sure. Happy ..........

Many are the battles you fight
With your health and family alike
Bosses too from what you often say.
Some you win and many you lose
And yet you remain tough and trim.
How you manage to stay so firm
I am not quite so sure. Happy...........

After many a search and research
You found your niche
To dump all you learnt in a ditch
And keep your knowledge intact
With no demands placed on skills or tact
And plenty of time to tease your brain
With cards to play and puzzles to solve.
How you managed to find that niche
I am not quite so sure. Happy...........

Anxious to make yet another dime
You are about to venture into domains unknown
With promises of health to lose and brain to drain
What is the motive behind
What is the challenge ahead
I am not quite so sure. Happy...........

With much to offer and much to learn from
With knowledge and iinfo to toss around
You are indeed a friend
I would like to have around.
And of that I am quite sure. Happy...........

It is not easy to reason why
Inspite of all the data bases you have to offer
And lead the way,
Your gifted children chose to move away
It is not the heart that was missing
I venture to say
It is the style that was lacking
And that will surely be known
To all of them one day soon.
And of that too I am quite sure. Happy...........

— DR U. GOPAL RAO

# UDUPI

**Authentic Indian Vegetarian Cuisine**

***A Full Service Restaurant***

1380 Oak Tree Road, Iselin/ N. Edison, NJ 08830

**Tel: (908) 283-0303 / Fax: (908) 906-6608**

## Catering Plan For Only $6.75 per person

(minimum 25) to include the following: (for a limited time only)

### APPETIZERS
(Select One)

- **Samosa** (1)
- **Mixed Pakora** (2)
- **Green Chilli Pakora** (1)
- **Idly** (1)
- **Medhu Vada** (1)

**Sambhar or Green Chutney**

### MAIN COURSE CURRIES
(Select Two)

- **Alu Mater**
- **Chana Masala** (Chole)
- **Alu Gobhi**(seasonal)
- **Bhindi Masala**(seasonal)
- **Mutter Paneer** *
- **Palak Paneer** *
- **Jal-Farezi**
- **Vegetable Korma**
- **Bengan Masala**
- **Malai Kofta**
- **Shahi Paneer** *
- **Rajma**
- **Dum Aloo**

* 50 ¢ extra

### VEGETABLE PULLAV & ROYAL DAL

### INDIAN BREADS
(Select any combination - One per person)

- **Naan**
- **Plain Paratha**
- **Poori**

### DESSERTS
(Select One)

- **Ras Malai** (1)
- **Gulab Jamun** (1)
- **Payasam / Kheer**
- **Gajar ka Halwa**

### MAKE YOUR OWN CUSTOM MENU (Per Person)

**To the above price add:**

| | |
|---|---|
| Additional Appetizer | 65¢ |
| Additional Curry | $1.35 |
| Additional Paneer Curry | $1.85 |
| Additional Desserts | 65¢ |
| Additional Bread | 75¢ |

**For Further details contact: Kusum Jain**

- All Prices are based on Pick-Up at Udupi. Delivery is available upon request.
- 50% advance and five (5) days notice required.
- Addition or deletion is allowed three (3) days prior to pickup date only.
- Jain Food is available without Onion & Garlic upon request.
- Prices are subject to change without notice.
- We also prepare Dosa or Uthappam at your premises.
  Rates: $100 Setup charge
  $20/Hr for cook and help (Minimum 2 hrs.)
  $2.00 / Dosa or Uthappam

ఒక ఇంటింటి పద్యం:

## ఫోన్ చేయడం? భోంచేయడం??

చెవికీ భుజానికీ మధ్య రిసీవరు అదిమి పెట్టి
చేయదగ్గ సంభాషణ చేసే అమెరికాంధ్రుల చాతుర్యం
చిన్నమెత్తు మా ఆవిడకు అలవడకపోవడం ఆశ్చర్యం
లంచ్‌కి ఒకనాడు టేబిల్ సర్దింది తాను
టంఛనుగా తినడానికి తయ్యారయ్యాను నేను
ట్రింగ్ ట్రింగ్ అంటూ ఫోను మోగింది
చెంగున రిసీవరు అందుకొని హలో అంది
సంభాషణ ప్రారంభమైంది
సంభాషణ కొనసాగుతూ ఉంది
ఫోను చేసింది ఆవిడ స్నేహితురాలు
భోజనం వడ్డన చేయలేదు నా ఇల్లాలు
'అవునా' లు ఇరవైనాలుగు 'ఐసీ' లు పదహారు
'ఐనో' లు పన్నెండు 'ఆ తరువాత' లు ఒక ఆరు
విన్నాను విన్నాను లెక్కిస్తూ ఆలకించాను
ఏడు 'గుడ్‌బై' ల మధ్య 'అలాగా' లు ఎన్నో మరచాను
సంభాషణ పూర్తయింది ఎట్టకేలకు
సతీమణి గరిట పట్టుకొంది చివరకు
నేను ఏ విధంగానూ పాపం! కానండి సిన్నరు
నేను లంచికి బదులు తిన్నది మాత్రం డిన్నరు.

—ఆరుద్ర

*18 Nov. 1991, Parsippany, NJ*

### పొడుపు కథలు

1. ఆకాశాన అరవై కొడవళ్ళు
2. జల్లెడంత మల్లిచెట్టు పన్నెకొక్క పూవు పూసె.
3. మూటెడు బియ్యంలో ఒకే ఒక తెల్లరాయి.
4. ఆకాశాన అరవై తుంట కర్రలు
5. ఒకే సీసాలో రెండు మందులు
6. కొనకొమ్మల్లో కోతిపిల్ల నీకు మసి ఎవరు పూసారె కాకిపిల్ల.
7. తండ్రికి ముందుగా కొడుకు పుట్టె

సేకరణ: సి. వీరరాఘవులు, శ్రీకాళహస్తి

జవాబులు:
1. చింతకాయలు. 2. కుమ్మరిసారె. 3. చంద్రుడు.
4. మునక్కాయలు. 5. కోడిగుడ్డు. 6. నేరేడు పండు.
7. ముంత మామిడిపండు

మహనీయులు చరిత్రను సృష్టించరు. చరిత్రే మహాపురుషులను మలుస్తుంది.
—స్టాలిన్

* * *

యువకునిలో తొలి ప్రేమకు చిహ్నం పిరికితనం. ఆడపిల్లి తొలకరి ప్రేమకు గుర్తు ధైర్యం. ఇరువురూ పరస్పరం చేరువైన తర్వాత వీరి గుణాలు వారు. వారి గుణాలు వీరు పొందుతారు. ఆడపిల్లి సిగ్గుపడటం. మగవాడు ధైర్యం చేయటం జరుగుతుంది. —విక్టర్ హ్యూగో



డాక్టరుగారూ నిన్న మీరిచ్చిన మాత్రల్లు సరిగా వేగలేదండీ!



నిజమైన యోగ్యత నది లాంటిది. లోతు హెచ్చేకొలది. తక్కువ శబ్దంతో గంభీరంగా ప్రవహిస్తుంది. —హా.షాకు

* * *

దుర్జనులు తమ లోపాలను సమర్థించుకొంటారు. సజ్జనులు వాటిని విసర్జిస్తారు. —పోప్

నువ్వు ఒక వేలుపెట్టి ఎదుటి మనిషిని చూపితే, నాల్గు వేళ్ళు నిన్ను చూపుతాయని మరవకు. —లూయీ బైజర్

* * *

సంతోషాన్ని, ఆనందాన్ని దాచుకొనే వ్యక్తి, దుఃఖాన్ని బాధనీ దాచుకొనే వ్యక్తి కన్న గొప్పవాడు. —లానెటర్


ITS

**Independent Travel Services**

**We Handle:**

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant




• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

• **FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue, Edison, NJ 08820
(908) 396-4860
(908) 530-9312
25 Mechanic Street, Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# సుడిగుండంలో ముక్కుపుడక



సత్యం శంకరమంచి

అఖండంగా ప్రవహించే కృష్ణానది గుడికి కొంచెం ఎగువన సుడిగుండంగామారుతుంది. పలకల రాళ్ళ మధ్య నుంచి మెలికలు తిరిగి, కోసురాళ్ళపందున సుళ్ళు తిరిగి మహా వేగంతో పారే ఆ సుడిగుండంలో ఈదటం తెలిసినవాళ్ళకి గొప్ప సరదా.

చింతచెట్లపైన కృష్ణలో దిగితే బారలెయ్యక్కరలేదు, కాలు ఆడించక్కరలేదు. కన్ను మూసి తెరిచేంతలో సుడిగుండంలో కొచ్చేస్తాము. అంత వేగం, ఆ సుడిగుండంలోని సుళ్ళలో ఇరుక్కుని మనమూ సుళ్ళు తిరిగి తిరిగి చట్టుదాటేంతలో రెండు బారలేస్తే వొడ్డుకొస్తాము. సుళ్ళు మళ్ళీ మళ్ళీ తిప్పేస్తుంటే తిరిగి తిరిగి అందులో ఈతలు కొడ్తారు అక్కడి జనమంతా.

మాఘమాసం నాటికి సుడిగుండం ఎండిపోతోంది. పలకరాళ్ళమీద, కోసు రాళ్ళమీద, చట్టమీద పిడకలు కొడ్తారు. కృష్ణయితే దూరంగా వెళ్ళిపోయిందిగాని ఆ రాళ్ళమధ్య నిలచిన నీళ్ళింకా వున్నాయి. ఆ నిలవ నీళ్ళలో చిన్న చిన్న చేపలు, వాటి పక్కనే ఓ ఎలికలోళ్ళ జంట; బాచిగాడు, సింగి.

వల్లగా చింతబరికల్లా వున్నారు బాచిగాడు, సింగి. వొంచిన తల ఎత్తలేదు. నడుం నిటారుగా నిలపలేదు. పొద్దుట్నుంచీ చేటలతో, జల్లెళ్ళతో ఆ నిలవ నీళ్ళు జల్లిస్తున్నారు. రాళ్ళు ఏరుతున్నారు. వొళ్ళంతా కళ్ళు చేసుకుని ఇసుక గాలిస్తున్నారు.

ఉదయం గుళ్ళో తీర్థం బిందె తెచ్చే వేళతో మొదలయి పడమట సూర్యుడు వాటారేదాకా అలా మురుగునీళ్ళు జల్లిస్తున్నారు. నెత్తి మాడుతున్నా పని ఆగలేదు. దాహమేస్తున్నా పని ఆగలేదు. కడుపులో పేగులు కావు కావు మంటున్నా పని ఆగలేదు. చింత చెట్టు కొమ్మన చిరుగుల చీరలో వేళ్ళాడుతున్న బాచిగాడి ఆర్నెల్ల కొడుకు పాలకోసం కెవ్వుమని ఏడుస్తున్నా పని ఆగలేదు.

సూర్యుడు నడి నెత్తికొచ్చి పెట పెటలాడిస్తున్న వేళ సింగి పలకలరాయి పక్కన రెండు రాళ్ళు మోపుజేసి నాలుగు చితుకు లేరుకొచ్చి గంజి కాచింది ఆ మంటలోనే. జల్లింపులో దొరికిన చేప పిల్లల్ని ఉప్పు కారంతో నంజుకొందుకు వేయించింది.

"ఇంక సాల్లేవయ్యా దొర! లేచిరా గంజి తాగుదువు" అని పిలిచింది సింగి.

బాచిగాడు జల్లెడ పక్కకి పెట్టి వొళ్ళు విరుచుకున్నాడు. ఇనప మువ్వలాటి శరీరాన్ని కావిడిబద్దలా అటూ ఇటూ వంచాడు. జల్లించిన రాళ్ళ గుట్టవైపు చూశాడు. లోతుగా వున్న నిలవ నీళ్ళవైపు చూశాడు. ఆ మురుగు నీట్లో అతనికి ధనరాసులు కన్పిస్తున్నాయి. విలువైన రాళ్ళ కోసం ఆ వేట.

గంజి సమంగా తాగాడో లేదో జల్లెడ, చేట తీసుకొని నీళ్ళ దగ్గరకొచ్చాడు. అతడి వెంటే సింగి నడిచొచ్చింది.

దొడ్లో వెండి కంచం కడగడానికొచ్చిన సూర్యకాంతం నడి ఎండలో జల్లింపులో మునిగివున్న వాళ్ళిద్దర్నీ చూసింది. సూర్యకాంతానికి తళుక్కున మెరుపులా ఆలోచన వచ్చింది. గబగబా ఇంట్లోకొచ్చి నిబ్బరంగా చుట్టకాలుస్తున్న భూమయ్యతో గుసగుసగా చెప్పింది. క్షణాలమీద ఎలిక లోళ్ళకి కబురెల్లింది.

వరండా చివర భయం భయంగా వచ్చి నుంచున్నారు బాచిగాడు, సింగి. భూమయ్యగారి పాదాలు తాకడానికి నోచుకోరు కాబట్టి "దణ్ణాలు దొరా" అని నేల తాకారు. ఆ నేల తాకిన వంపుకి సింగి చంకన గుడ్డలో వేళ్ళాడుతున్న పసిగుడ్డు కెవ్వుమన్నాడు. చటుక్కున వాడి నోరు నొక్కింది సింగి.

భూమయ్య పెదవి విప్పకుండా వాళ్ళిద్దర్నీ చూస్తున్నాడు. ఆ చూపుకు వణికిపోతున్నారు ఎలికలోళ్ళు. పగపట్టిన తాచుపాము ఎదురుగా వచ్చి నుంచుని కాటు కాటేద్దామా, వేటు కాటేద్దామా అని చూస్తున్నట్టుంది భూమయ్య చూపు.

"దొంగ నాయాళ్ళలారా!" అని దీవనతో మొదలెట్టి "ఆ గుంటలో మా ఇంటోళ్ళ ముక్కుపుడక దొరికిందంటగదరా" అన్నాడు భూమయ్య.

మాడుమీద కట్టె పేడుతో కొట్టినట్టయింది బాచిగాడికి, సింగికి. ఇద్దరూ ముఖాలు ముఖాలు చూసుకున్నారు. "లేద్దొరా" అంటూ నేలమీద కూలబడ్డారు. "దొరా! లేద్దొరా" గింగిల లాడ్తున్నట్టు అంటున్నారు.

"దొంగనాయాళ్ళలారా! ఏడుపు లాపండెయ్! ఆ ముక్కుపుడక మా ఇంటోళ్ళకి పుట్టింటోరు పెట్టింది. కిష్ట తగ్గుముఖం పట్టినప్పుడు ఆ గుంటలో పడింది. ఆ పుడక లేకపోతే దాని ముఖం కళ తగ్గిపోయింది. మనిషి సగమైంది. తెల్లారేసరికి అది తేకపోయారో...అన్నాడు భూమయ్య. ఇంక చెప్పక్కర్లేదు. అది తేకపోతే భూమయ్య చూపు తమని, తమ గుడిసెని, తమ వంశాన్నే బుగ్గి చేసేస్తుందని వాళ్ళకు తెలుసు.

"పొండెహె" అన్నాడు భూమయ్య.

కందిపుల్లల్లా లేచి నుంచున్నారు ఎలికలోళ్ళు. చొప్పదంట్లలా వంగిపోయి తూలు కుంటూ ముందుకు నడిచారు. నోరు విప్పితే దవడలు పేలిపోతాయి. కాదంటే కాళ్ళూ చేతులూ విరుగుతాయి. పసిగుడ్డుకి పాలివ్వటం మర్చిపోయి బెక్కుతోంది సింగి. రెండు క్షణాల్లో సాఫయిపోయిన బాచిగాడు "ఎందుకే ఏడుపు ఆ జల్లెడిటెయ్యి" అని నీళ్ళ వైపు కెళ్ళాడు.

సంజె వేళయింది-జల్లింపు ఆపలేదు బాచిగాడు. గుడ్డి చిమ్నీ పెట్టుకుని సూర్యకాంతం ముక్కుపుడక కోసం కుళ్ళు నీళ్ళు గాలిస్తున్నాడు. చిమ్మ చీకట్లో జర జర ఇసుక తోడ్తున్నాడు. అర్థరాత్రి గుడ్ల గూబల అరుపుకు తోడుగా చేటతో చెరుగుతున్నాడు. కప్పల బెకబెకలు, కీచురాళ్ళ అరుపులమధ్య కమ్ముకొనని కాళరాత్రిన కాలభైరవుడిలా వున్నాడు బాచిగాడు. నీళ్ళాడుగంటుతున్నాయి. ముక్కుపుడక దొరక లేదు. ఇసక తరిగిపోతోంది. ముక్కుపుడక దొరకలేదు. చీకటెల్లిపోతే తమ ప్రాణాలు పోతాయి. జల్లించి, జల్లించి, చెరిగి చెరిగి చేతులు చచ్చుపడగా సొమ్మసిల్లి పడిపోతున్న బాచిగాడికి తెలతెలవారుతున్న సమయాన బురదలో కూరుకున్న ముక్కుపుడక తళుక్కున మెరిసింది.

"ఒల్దేవుడోవ్" అంటూ ప్రపంచాన్ని జయించినవాడిలా గావుకేక పెట్టాడు బాచిగాడు.

కోసురాయిపక్క జోగుతున్న సింగికి గుండెనిసిపోగా లగెత్తుకొచ్చింది. బాచిగాడు నల్లటి చెక్కిళ్ళమీద కన్నీటి ధారలు. సింగి భళ్ళు భళ్ళున నవ్వుతూ ఏడ్చింది ముక్కుపుడకని చూచి.

సూర్యుడు నది బారల పైకి సాగాడు. ముక్కు పుడక భూమయ్య గారికి ఇచ్చి వచ్చిన బాచిగాణ్ణి చూసి సింగి అడిగింది "ఏదన్నా బహుమానం ఇచ్చారా?"

మన కెందుకే బవుమానాలు?

"పోనీ పప్పన్నం?"

"మంచిరాయి దొరకనీయే! మనవే పెడ్దాం అందరికీ పప్పన్నాలు" అంటూ చాట తీసుకొని నిలవ నీళ్ళదగ్గర కెళ్ళాడు.

ఆ మాట చక్రవర్తి హొందాలో అన్నాడు బాచిగాడు. ఆ దరిద్ర చక్రవర్తి కలవాళ్ళ ముక్కుపుడకలు వెతికి ఇచ్చి తను రాళ్ళకోసం దేవులాడుతున్నాడు. బాచిగాడేకాదు, అతని తాతలు తండ్రుల కాలం నుంచి ఆ వంశం రాళ్ళు జల్లిస్తూనే వుంది రతనాల కోసం.

●

CALL RAO AND UDESHI ASSOCIATES

FOR

LIFE INSURANCE

HEALTH INSURANCE

CHILDREN EDUCATION

DISABILITY INSURANCE

MORTGAGE INSURANCE

CALL RAO AT (908)-238-4458

UDESHI AT (908)-297-5908

FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

CALL: 1 (800) 457-5646

FOR OUR SPEC PORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

## నేనెవర్ని?

ఈ మహా ప్రపంచములో నేనెవర్ని?
మహాసముద్రంలో నీటిబొట్టులా,
ఎడారిలో ఇసుక రేణువులా,
మహారణ్యంలో గరికపోచలా,
ఆకాశంలో మిణుకుమనే నక్షత్రంలా,
మహావాయు తుఫానులో వీచికలా,
అగాధంలో ఓ రాతిముక్కలా,
అంతులేని కాల ప్రవాహంలో అరసెకనులో
ఈ మహాప్రపంచములో నేనెవర్ని?

తల్లితండ్రులకు బిడ్డను,
తోబుట్టువులకు తోబుట్టువును,
సంసారంలో సగభాగాన్ని
సంతతికి తల్లి, తండ్రిని, కానీ,
ఈ మహాప్రపంచములో నేనెవర్ని?

జంతువులకన్న మిన్న అయిన మెదడున్న
జంతువును,
నిస్వార్థంగా, న్యాయంగా, నీతిగా బతికి,
మనీషిగా మారాలనుకుని,
మారనీయని ఈ ప్రపంచంతో రాజీపడలేక
మూగగా రోధిస్తున్న మామూలు మనిషిని,
కానీ, నేనెవర్ని?????

—శైలజ సోమయాజుల
*Colorado Springs, CO*

అని నేను రాసి మా నాన్నగారికి పంపిస్తే,
ఆయన రాసిన జవాబు ప్రక్క కాలమ్‌లో——

## నీవెవరవు???

ఈ మహా ప్రపంచములో నీవెవరవు?
ఈ మహా సముద్రంలో ఒక నీటిబొట్టువువా?
కాదు, ఆ నీటిబొట్టులే కలిసి
మహా సముద్రం అవును కదా!
ఎడారిలో ఇసుక రేణువువా నీవు?
కాదు, ఇసుక రేణువే ఒక వజ్రపుపొడి కావొచ్చును కదా!
అడవిలో గడ్డిపోచవా?
కాదు, ఆ గడ్డిపోచయే ఆకలిగొన్న ఆవుకు ఆహారంకాదా!
ఆకాశంలో ఒక నక్షత్రానివా?
ఆ నక్షత్రమే అరుంధతి అయి
అందరికీ దారి చూపవచ్చును కదా!
అగాధంలో రాయి ముక్కవా?
ఆ రాయిముక్కే ఒక అమూల్య శిల్పం కావచ్చుకదా!
అంతులేని కాల ప్రవాహంలో అరసెకనులా నీవెవరవు?
ఆ అర్థక్షణంలో దీర్ఘమైన ఆలోచనలతో అందరను
ఆకర్శించగల మహాశక్తివి కావచ్చును కదా!
అవును, తలిదండ్రులకు అతి గారాబయిన బిడ్డవు,
సంసారంలో భర్తకు అర్థభాగానివి
ముద్దుబిడ్డలకు ఆదర్శతల్లివి
తోబుట్టువులకు దారి చూపగలిగిన తోబుట్టువు.
నిస్వార్థంగా, నీతిగా,న్యాయంగా బ్రతికి,
మనిషిగా మారాలనుకుని,
మారనీయని ప్రపంచంతో రాజీపడలేక ప్రపంచాన్నే
తనతోవకు నడపదలచుకున్న మహావ్యక్తివి నువ్వు
మామూలు మనిషి వే!!
మహాత్మాగాంధీ మామూలు మనిషే,
పొట్టి శ్రీరాములూ మామూలు మనిషే,
రామకృష్ణ పరమహంసా ఒకప్పుడు మామూలు మనిషే,
ఎందరో మహానుభావులు,
అందరూ ఒకప్పుడు మామూలు మనుషులే!!
అందుకే నువ్వు మహాసముద్రంలో ఒక
ముఖ్యమైన నీటిబొట్టువు,
ఎడారిలో ఇసుకరేణువుల మధ్య ఒక వజ్రపుతునకవు,
అడవిలో అరుదుగా దొరికే గడ్డిపోచవు,
మహా వాయుతుఫానులో దారి చూపగలిగే మెరుపువు,
ఆకాశంలో ఒక అరుంధతీ నక్షత్రానివి,
అగాధంలో ఒక అపురూప శిల్పానివి,
తల్లిదండ్రులకు అనురాగపు బిడ్డవు,
తోబుట్టువులకు ఆదర్శజ్యోతివి,
భర్తకు ప్రేమమూర్తివి,
ముద్దుబిడ్డలకు ఆదర్శతల్లివి,
ఇక ఏమి కావాలి నీకు????

—మా నాన్న
శ్రీ దామెర్ల వీరప్రతాప్
*Visakhapatnam, India*

భావగీతిక 3:

## అమ్మ

పురిటి వాసన పొత్తిళ్ళలో
పాలుకుడిపే గుండెల వెచ్చదనం.

తడబడే నడకల చేయూత అండగా
తొలిగురువు తానైన ఓ జ్ఞానదీపిక—
బాల్యంవీడి కౌమారపు నీడల్లో అడుగిడేవేళ—
తప్పుల వాకిటి తలుపులు మూసిన తొలినేస్తం—
అడుగున అడుగడుగున తానై
అజ్ఞానపు అంధకారాన చిరువెలుగై
ఆపదల సుడిగాలిలో శ్రీరామరక్షగా
అణువున అణువణువున నిండిన ఆమె...
అందరికి ఒకేసారి కనిపించలేక
దేవుడు తనకు మారు, మనకిచ్చిన
'అమ్మ' కాక — వేరెవరు!!

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, India*

# SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**

# Livingston Pediatrics

(Limited to infants children & adolescents)

## RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901

(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816

(908) 238-6644

**Weekend and Evening Hours Available**

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

# PACIFIC CONTRACTS, INC

* **Imports/Exports**
* **Offshore Manufacturing**
* **Offshore Film Production**

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**

# KAMALA

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

**********************************************

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

**********************************************

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**

UPS Shipped on Mail Orders

ప్రజల ఆలన-పాలన పట్టించుకోని ప్రభువు ప్రభువుకాదు. అలాంటి పాలకుని ప్రజలే పలు విధాల శపిస్తారు. జన వాక్యం ఊరికేపోదు. తుదకు అలాంటి నృపాలుడు జనశాపదగ్ధులై నశిస్తారు. అట్టి కాశ్మీర భూపతులలో శంకరవర్మ ఒకడు.

అతడు దుర్మార్గుడు. కుత్సితుడు. దుర్గుణ దూషితుడు. విద్వాంసులతో గోష్టి అతనికి విషంతో సమానం. కనుకనే కవివరేణ్యుడు 'భల్లటుడు' లాంటివారు రాజ పోషణకు నోచుకోక, నిరాశోపహతులై సాహిత్య వ్యాసంగం విడిచిపెట్టి వేరే వ్యక్తులను ఆశ్రయించవలసి వచ్చింది.

శంకరవర్మ దానధర్మాలు చేసి ఎరుగడు. త్యాగం అతనికి చుక్కెదురు. సజ్జన సాంగత్యం సరిపడదు. తాగుబోతులకు, తిరుగుబోతులకు ఆశ్రయం ఇచ్చి

## శరుడు శంకరవర్మ

వారిని పోషిస్తూ వచ్చాడు. నీచవృత్తులు చేసేవారు, మూటలు మోసేవారు ఈ ప్రభువు అనుగ్రహానికి పాత్రులై రెండు చేతులా ధనం సంపాదించారు.

శంకరవర్మ పరమ లుబ్ధుడేకాక, పాత వాక్కులు చెవినపెట్టడు. రాజుకు తగినవాడే మంత్రి కూడా. మంత్రి పేరు సుఖరాజు. పేరుకు తగినట్టే సుఖాపక్తుడు. భోగలాలసుడు. వేషభాషలు మాత్రం మహా ఆడంబరం. మెలికలు తిరిగిన మీసాలు, పెద్ద తలపాగ, చాలా గంభీరంగా కనిపిస్తాడు. ముక్కు చివర ఎల్లప్పుడూ చూపుడువ్రేలు పెట్టుకుని వుంటాడు. ఆ రోజుల్లో ఇది ఆర్యజనోచితమైన వేషంగా పరిగణించబడేదట! అయితేనేం? రాజును బట్టే మంత్రి. దుష్టుడైన శంకరవర్మను అన్ని విధాలా అనుసరిస్తూ ఉండేవాడు మంత్రి సుఖరాజు.

ఈ సుఖరాజు మేనల్లు డొకడున్నాడు. అతన్ని 'వీరానకం' అనే ప్రదేశంలో ద్వారాధ్యక్షుడిగా నియ మించాడు రాజు శంకరవర్మ. అప్పుడు అక్కడుండే వారు కొందరు ఆ ద్వారాధ్యక్షుని వధించాడు. అందు లకు శంకరవర్మ ఆగ్రహించి తానే స్వయంగా దండ యాత్రకు బయలుదేరి 'వీరానకాన్ని' నామరూపాలు లేకుండా చేశాడు. అంతటితో ఆగక, అక్కడ నుంచి ఉత్తరాపథానికి వెళ్ళి సింధూ నదీతీరాన గల పెక్కు రాజ్యాలను జయించాడు. శంకరవర్మ శౌర్య పరాక్రమాల ముందు ఆయా దేశాల నరపతులు నిలువలేక భయభ్రాంతులై అతనికి లొంగిపోయారు. ఆ విధంగా విజయయాత్ర సాగించి శంకరవర్మ తిరిగి కాశ్మీరానికి పయనమైనాడు. మార్గమధ్యంలో 'ఉరశ' అనే దేశం వచ్చింది. అక్కడ ఆ దేశవాసులు అకారణంగా శంకరవర్మ సైన్యంతో తలపడ్డారు. ఇరుపక్షాలవారికీ పోరు ముమ్మరంగా సాగింది. ఆ సమయంలో ఒక బోయవాడు కొండకొమ్మున ఉండి, శంకర వర్మపై శర ప్రయోగం చేశాడు. ఆ బాణం కాశ్మీరరాజు కంఠాన గాఢంగా నాటుకున్నది. దానివల్ల బాధ దుర్భరమైంది. అప్పుడతనికి గతం జ్ఞాపకం వచ్చింది. తాను ఎన్నో దుష్కృత్యాలు చేశానని, మూఢత్వంతో ప్రవర్తించానని పరితపించాడు. తనకు ఆప్తులైనవారిని దగ్గరికి పిలిచి "సైన్యాన్ని భద్రంగా పరిరక్షించుకుంటూ మీరంతా మన నగరానికి వెళ్ళిపొండి. నేను విడిగా వస్తాను" అని చెప్పాడు. ప్రభువాజ్ఞ ప్రకారం రాజోద్యోగులంతా పరివారంతో రాజధానికి పయనమైనారు. తరువాత శంకరవర్మకు శరవేదన ఎక్కువైంది. అతను తన పట్టమనిషి సుగంధాదేవితో ఒక పల్లకి ఎక్కి ప్రయాణమైనాడు. అలా ప్రయాణం చేసేటప్పుడు అతనికి మరణ సమయం ఆసన్నమైంది. భార్య సుగంధాదేవి భర్త మేనిపై వాలిపోయి అనాథవోలె పెద్దపెట్టున రోదించసాగింది. శంకరవర్మకు తీవ్ర శర బాధవల్ల కళ్ళు కనిపించడం లేదు. అయినా కంఠస్వరాన్ని బట్టి తన భార్యను గుర్తించాడు. "దేవీ! మన కుమారుడు గోపాలవర్మ బాలుడు. దిక్కులేనివాడు. కాబట్టి నీవే వాణ్ణి జాగ్రత్తగా కాపాడాలి" అని చెప్పి "సుగంధా! ఈ శరం నా గళంలో గాఢంగా నాటుకుని నన్ను వేధిస్తున్నది. ఇంతకన్నా మరణం సుఖం. నేను తట్టుకోలేను. ఈ బాణాన్ని ఊడబెరుకు" అని బతిమాలాడు. అతని వేదన చూడలేక సుగంధాదేవి, అతని కుత్తుకలో గుచ్చుకున్న బాణాన్ని బలవంతంగా లాగివేసింది. వెంటనే శంకరవర్మ మరణించాడు.

ఆ విధంగా రాజు మార్గమధ్యంలోనే మరణించగా సుఖరాజు మున్నగు మంత్రులు ఆ వార్త బయటికి పొక్కకుండా రహస్యంగా ఉంచారు. సైన్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ రాజు భౌతికకాయాన్ని తీసుకుని కాశ్మీరానికి ప్రయాణం సాగించారు. అయితే పట్టణాలు, పల్లెలు దాటి వెళ్ళేటపుడు ప్రజలకు రాజు మరణించాడన్న విషయం తెలియకుండా ఉండే నిమిత్తం మంత్రులు ఒక 'తమాషా' చేశారు. యంత్ర సూత్రాల సహాయంతో ప్రభువు శిరస్సువంగేటట్టు, మళ్ళీ లేచేటట్లు ఏర్పాటుచేశారు. ఈ తంత్రకల్పన వల్ల సామంతరాజులు, ప్రజలు రాజును దర్శించి నమస్కరించినప్పుడు రాజు శవం తల ఊపుతూ అతను జీవించే ఉన్నాడని భ్రమ కలిగిస్తూ వచ్చింది. అలా నాలుగు రోజుల్లో పరివారం యావత్తూ కాశ్మీరం చేరింది. అప్పుడు అక్కడ 'బోల్యాసకం' అనే ఒక ప్రదేశంలో మంత్రులు నిశ్చింతగా రాజు శంకరవర్మకు యధావిధిగా అంత్యక్రియలు జరిపించారు. రాజపత్నులు ఎందరో ఉన్నారు. వారిలో 'సురేంద్రవతి' అనే ఆమె, మరి ముగ్గురు రాణులు భర్తతోపాటు సహగమనం చేశారు. అంతే కాకుండా జయసింహుడుగా ప్రసిద్ధిపొందిన వేలా ఎత్తుడనేవాడు, లాడుడు, వజ్రసారుడు అనే ఇద్దరు భృత్యులు కూడా రాజుపట్ల గల ప్రేమాతిశయంతో, భక్తితో రాజుచితిపై పడి అసువులు బాశారు. అంతట సుగంధాదేవిచే పరిరక్షితుడైన గోపాలవర్మ కాశ్మీర క్షితి పాలకుడైనాడు.

అతను బాలుడైనప్పటికీ సత్యసంధుడు. దానధర్మాది సద్గుణ సంపన్నుడు. వెనుకనే అతడు దుశ్చరితులను, నీచులను చేరదీయలేదు. తన చుట్టూ వున్నవారు దుష్టులైనప్పటికీ దుర్వృత్తులకు లోనుకాక, చెడు నడతలకు అలవాటుపడక ముళ్ళపొదల మధ్య గులాబి మొక్కలా భాసించాడు.

## మంత్రాలకి చింతకాయలు రాలవు

నిరాడంబర జీవన విధానం పట్లా, ప్రకృతి ఆరాధన పట్లా మహాత్మా గాంధీకి ఆసక్తి కలిగించి, ఆయనకి ఒక రకంగా మార్గదర్శకునిగా వ్యవహరించి 'థూరో' ధార్మిక జీవనాన్ని గడుపుతూ కర్తవ్య దీక్షని ఎప్పుడూ మరవని ఒక గొప్ప కర్మయోగి!

ఓ మారు ఆయన దగ్గరికి ఓ రాజ్యాధినేత వచ్చి, ఈ లోకంలో కష్టాలూ కన్నీళ్ళూ లేకుండా చేసేమార్గం ఉపదేశించమని అడిగాడు. దానికి 'థూరో' చిరునవ్వు నవ్వి 'నీకో కథ చెప్తాను విను' అన్నాడు.

"నీలాగే పూర్వం ఒక మంత్రి ఒక దుకాణం దగ్గరికి వెళ్లాడు. అంగట్లో షావుకారు కూర్చునే పీట మీద షావుకారుకి బదులుగా ఒక దేవత కూర్చుని వుంది. "ఇక్కడ ఏం దొరుకుతాయి?" అని అడిగాడు ఆ మంత్రి. 'నువ్వు ఏం కోరుకున్నా, ఏం కావాలన్నా ఇక్కడ దొరుకుతుంది. నీ ఇష్టం వచ్చింది అడుగు" అంది ఆ దేవత.




"అయితే ఈ భూలోకంలో అందరూ శాంతిగా జీవించాలి. ఎవరికీ దుఃఖం బాధ వుండకూడదు. కరువులూ, కాటకాలూ, యుద్ధాలూ, తగాదాలూ, అనారోగ్యాలూ ఏం లేకుండా మనుష్యులంతా సంతోషంగా బ్రతకాలి. అలాంటి శాంతి సంతోషం ఇస్తావా" అని అడిగాడు మంత్రి. దానికి ఆ దేవత చిరునవ్వు నవ్వి "నువ్వు అడిగినవి ఫలాలు. ఫలాలు ఇక్కడ అమ్మం. విత్తనాలు మాత్రమే అమ్ముతాం. ఆ విత్తనాలు పట్టుకెళ్లి నాటి వృక్షాల్ని పెంచి ఫలాన్ని పండించుకోవాలి" అని చెప్పి మాయమైంది." అని చెప్పి కథ ముగిస్తూ "తెలిసిందా మంత్రాలకు చింతకాయలు రాలవు. ఆనందంగా సుఖంగా జీవించాలి అనే కోరిక వున్నంత మాత్రాన సరిపోదు. అందుకు అవసరమైన కృషి కూడా చెయ్యాలి" అని హితబోధ చేశాడు.

—పోలాప్రగడ

ఒక కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి కాషియర్ దగ్గరికెళ్ళి తనకందిన నెలజీతం కవరు టేబుల్ మీద పెట్టాడు.

"జీతం తక్కువిచ్చారు."

కాషియర్ కవరులో నోట్లు తీసి లెక్కపెట్టి "అవును ఇరవై రూపాయలు తగ్గింది" అంటూ లెడ్జర్ తీసి చూశాడు "మిస్టర్! కిందటినెల నీకు ఇరవై రూపాయలు ఎక్కువిచ్చాము. అప్పుడొచ్చి చెప్పలేదే నువ్వు?"

"ఒకసారి తప్పు చేస్తే పోనీలే అని సర్దుకున్నాను. వరసగా మీరిలా తప్పు చేస్తుంటే ఎలా సహించగలను?"

# SKYLINE

## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**LOW FARES GUARANTEED TO ANY DESTINATION WORLDWIDE**
**ESPECIALLY T0 THE INDIAN SUBCONTINENT**

For More Information Please Call:
Mr. Vivian Rodrigues, President
Or Mel
Or Nick

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370
Fax: (212) 573-9012

Member of IATA



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS:
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**MATRIMONIALS....MAY 1992**

**M92042802:** Parents invite correspondence from brahmin girls 22 - 24 yts for their 26 yr. (in June, 1992), 5'6", well established in business with Management Credentials. Please call (203) 562-6399.

**M92052901:** Parents invite correspondence from Naidu boys who asre Engineers or Doctors for their daughter, 26 yrs. MBBS & US Citizen. Send your response to the following addr.

**F92033603:** Cousin invites correspondence from professional Brahmin US Cit/PR for Telugu Brahmin, Vydeki, Sandilyasa Gothra Girl, 5'3", 23 yrs. slim, pretty, fair, completing M.Com (May, '92) in India. Pl.w.r.t.address below.

******************************

Matrimonial enquiries and Info. 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of1 batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************

బాగా తాగొచ్చిన వీరుబాబు భార్యకేం చెప్పాలో రిహార్సల్ వేసుకొని. ఇంట్లోకి వచ్చి రాగానే "ఇదిగో చూడు కనకం! ఇవాళ ఏం జరిగిందంటే" అంటూ క్షమాపణగా మాట్లాడబోయాడు.

"మీరేం చెప్పక్కర్లేదు. వాసనే చెప్తోంది" అంది సత్యభామ ముక్కు మూసుకుంటూ. — కె. మదన్ మోహన్ రావ్






## IBM Compatible Computers

For Home, School or Business



### Prices for typical configurations

| | 386SX/25MHz | 386/33MHz (64k cache) | 486/33MHz (64k cache) |
|---|---|---|---|
| RAM | 2MB | 4MB | 4MB |
| Floppy Drive | 1.2 or 1.44MB | 1.2 & 1.44MB | 1.2 & 1.44MB |
| Hard Drive | 40MB | 120MB | 120MB |
| Color VGA Mon. | 640X480 | 1024X768 | 1024X768 |
| VGA Card | 16 bit | 16bit/1MB | 16bit/1MB |
| Keyboard | 101 Key | 101 Key | 101 Key |
| I/O Ports | 2SP, 1PP | 2SP, 1PP | 2SP, 1PP |
| PRICE | $995 | $1550 | $1899 |

DOS 5.0, Windows 3.0, And Mouse - Add $100

Call for other configurations; other brand names - AST, Compaq, Toshiba: Desktops and Laptops

VLM Computer Electronics
10 Park Place, Morristown, NJ 07960
(201) 267-3268, (800) 338-3268
FAX (201) 539-8032

## *Free Portfolio Analysis*

- Review of Your Investment Objectives
- Analysis of Your Current Portfolio
- Calculation of Investment Performance

For a no-obligation consultation, please call:

**1-800-637-9955**

**Ram Kolluri, CFP**

Individual Asset Planning Corp.
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

*Successfully Serving the Indian Community Since 1980*

# మనసులో మాట

— మార్గాన మహేశ

ఆ రోజు సోమవారం. సమయం పది కొండు దాటింది. బ్యాంకింగ్ హాల్ కిట కిట లాడుతోంది. సోమవారం, శనివారం అంటే మా కెప్పుడూ భయమే! శలవు పెట్టే ఉద్యోగస్తుల సంఖ్య ఆ రోజుల్లో ఎక్కువగా వుంటుంది. తరువాత రోజు ఆదివారం కాబట్టి శనివారం, ఆదివారం తరువాత వస్తుంది కాబట్టి సోమవారం బ్యాంకుకు వచ్చే వాళ్ళ సంఖ్య ఎక్కువగా వుంటుంది. వీటికి తోడు ఆ రోజు నెలలో వచ్చే మొదటి సోమవారం. చాలా హడావుడిగా, గోల గోలగా వుంది.

పది గంటలకు సీట్లో కూర్చున్న వాణ్ణి తలెత్తకుండా సంతకాలు పెడుతూనే వున్నాను. అయినా తరగడం లేదు. నా టేబుల్ చుట్టూ అరడజను మంది నిలుచుని, మరో ముగ్గురు కూర్చుని వున్నారు. నేనెవర్నీ గమనించే స్థితిలో లేను. వచ్చిన వాళ్ళ పనులు తెలుసుకుని, వాళ్ళకు కావలసిన వివరాలు చెప్తూ సంతకాలు పెడుతూనే వున్నాను.

పన్నెండు దాటింది. హాల్లో జనం కాస్త తగ్గారు. నా టేబుల్ దగ్గర కూడా జనం తగ్గారు. ఒకామె మాత్రం కూర్చుని వున్నట్టు గమనించాను. ఆవిడెవరా అన్న కుతూహలం కలగలేదు. నా పని చేస్తూనే ''ఏం కావాలి మేడం?'' అన్నాను. సమాధానం రాలేదు. అంతలో డ్రాఫ్టుల పుస్తకం వచ్చింది. అందులో ఇరవై డ్రాఫ్టులకు తక్కువ కాకుండా వున్నాయి. అవి పూర్తిచేసి మళ్ళీ అదే ప్రశ్న వేశాను. అయినా సమాధానం రాలేదు.

అప్పుడు చూశాను ''న...ర్మ...ద''ను.

* * *

నర్మద రాక ఉరుము లేకుండా వచ్చిన మెరుపు కాదు. ఉరుము అనే ఉత్తరం నెల రోజుల క్రితమే వచ్చింది. పిచ్చి పిచ్చిగా వ్రాసిన ఆ ఉత్తరానికి జవాబు ఇవ్వాలనిపించలేదు. ఇవ్వలేదు. ఇలా మెరుపులా తనే వచ్చేస్తుందని ఊహించినట్లయితే వెంటనే ఉత్తరం వ్రాసేవాణ్ణి. ఇలా సాగుతున్న నా ఆలోచనలకు అంతరాయం కలిగించింది నర్మద.

''కాకినాడ నుండి విజయనగరం వెళ్ళాల్సిన దాన్ని యిక్కడ దిగిపోయాను'' అంది.

''ఊ...'' అన్నాను, టేబుల్ మీద పెట్టిన చెక్కుల మీద సంతకాలు పెడుతూ.

''ఈ రోజు నేనిక్కడే వుండిపోతున్నాను'' నవ్వుతూ అన్నది నర్మద.

''ఆ!'' అన్నాను.

గుండె ఝల్లుమంది. ముఖం అంతా చెమట పట్టేసింది. చేతిలో పెన్నును టేబుల్ మీద పడేసి, జేబురుమాలుతో ముఖం తుడుచుకుని ''రాజమ్మా...రెండు కాఫీ పట్టా...అలాగే రెండు గ్లాసులతో మంచినీళ్ళు కూడా...'' అని కేకవేసి, నర్మదను చూస్తూ వుండిపోయాను.

''ఏమిటి నువ్ చెప్పేది?'' అనడిగాను అనుమాన నివృత్తికోసం.

''అవును నేనీరోజు ఇక్కడే వుండి, రేపు విజయనగరం వెళ్తాను'' అంది, కుర్చీ మరి కాస్త దగ్గరగా జరుపుకుంటూ!

* * *

నర్మద ఉత్తరం జ్ఞాపకం వచ్చింది.

ప్రియమైన నీకు,

ఈ చేత్రివ్రాత చూసి కొన్ని యుగాలయి నట్లుంది కదూ! అవును. మూడు సంవత్సరాలంటే తక్కువేం కాదు. ఇంతకీ గుర్తుపట్టేవా? నేను 'నర్మద'ను.

ఈ మధ్య నేను, మా ఆయన మీ ఊరు వచ్చి కొన్నాళ్ళు వుండవలసి వచ్చింది. అప్పుడే నీ గూర్చి వాకబు చేశాను. ఉద్యోగరీత్యా ఈ ఊళ్ళోనే వుంటున్నట్టు తెలిసింది. వెంటనే వచ్చేద్దామనుకున్నాను. కాని అప్పటికే మా వారి శలవు అయిపోయిన కారణంగా తిరిగి వెళ్ళిపోవలసి వచ్చింది.

మన పరిచయం అయిన తొలి క్షణంలోనే ప్రేమించేశాను నిన్ను. అయితే నీవు పెట్టిన షరతులన్నింటికీ ఎందుకు ఒప్పుకున్నానో తెలుసా, 'ప్చ్... ఈ షరతులెన్నాళ్ళుంటాయిలే' అనుకున్నాను కాబట్టి. అంతేగాని వాటిని పట్టుకుని వ్రేళ్ళాడతావనుకోలేదు.

మన పరిచయం స్నేహం వద్ద ఆగాలని 'ప్రేమ- పెళ్ళి' వంటి వాటికి అవకాశం ఇవ్వకూడదన్నది మన మధ్య కుదిరిన ఒప్పందం. కాని వాటి ప్రసక్తి రాక తప్పలేదు. నీవు నీ పట్టుదలతో నా ప్రేమని నిరాకరించావు. అప్పట్లో నీకింకా ఉద్యోగం లేక పోవడంవలన మా యింట్లో పోరు భరించలేక నిన్ను ఒప్పించలేక నేను మా బావతో పెళ్ళికి ఒప్పుకున్నాను.

కాని మనసారా నిన్ను ప్రేమించిన నేను నీ తలపులను దూరం చేసుకోలేకపోతున్నాను. నీతో తనివితీరా మాట్లాడాలని, నీతో కొన్ని రోజులైనా గడపాలని, నిన్ను నా ఒడిలోకి చేర్చుకోవాలని, నిన్ను నా వాడిగా చేసుకోవాలని నా మనసు పదే పదే కోరుకుంటోంది.

అందుకే...అందుకే...వచ్చేస్తున్నాను.

కనీసం ఒక్క రోజు...అంటే 24 గంటలు... నీతో వుండనీయవా ప్రియా?

నీ
నర్మద

* * *

నా గుండె వేగంగా కొట్టుకుంటోంది. 'ఏం చెయ్యాలిప్పుడు?'

'ఈమెకెలా నచ్చచెప్పాలి?' మెదడు పని చెయ్యడం మానేసింది.

అంతలో రాజమ్మ కాఫీ పట్టుకుని వచ్చింది.

వేడి వేడి కాఫీ గొంతు దిగుతూంటే మెదడుకు చురుకుదనం వస్తున్నట్లయింది. మళ్ళీ ఆలోచనలు ప్రారంభమయ్యాయి, 'అవును...అలా చేస్తే, బావుంటుంది' ఒక నిశ్చయానికి వచ్చాను.

''చూడు నర్మదా...ఇప్పుడు నాకు మాట్లాడ్డానిక్కూడా తీరిక లేదు. ఈ రోజు సోమవారం కదా! చాలా రష్‌గా వుంటుంది. యిక్కడేం మాట్లాడగలం చెప్పు?...ఆ...ఒక పని చెయ్యి...నేను తొందరగా పని ముగించుకుని సాయంత్రం నాలుగయ్యే సరికి బీచ్‌కి వస్తాను. నువ్వు అక్కడ వుండు. క్వాలిటీ రెస్టారెంట్‌లో కూర్చుని కబుర్లు చెప్పుకోవచ్చు...ఏమంటావ్'' అడిగాను.

ఏకళనుందోగాని వెంటనే ఒప్పుకుంది.

''ఒ.కే... నాల్గుగంటల కల్లా రాకపోతే అప్పుడు చెప్తా నీ పని... వెళ్తున్నా... యిక్కడ నా ఫ్రెండ్ భాగ్యం వుంది. కాస్సేపు దానితో పిచ్చాపాటి చెప్పుకుని బీచ్‌కి వస్తాను. త్వరగా రావాలి సుమా!'' అన్నదే తడవుగా బయలుదేరింది.

'హమ్మయ్య... ఈ క్షణం గడిచింది' అనుకున్నాను.

అంతే... మళ్ళీ తన గూర్చి ఆలోచించే అవకాశం రాకుండానే రెండైపోయింది.

త్వరగా పనులు ముగించుకుని బ్రాంచి మేనేజరు గారితో ఏదో కోసి బయలుదేరేసరికి పావు తక్కువ నాలుగు అయింది.

నేను వెళ్ళేసరికి వాచీ చూసుకుంటూ, రెస్టారెంట్ బయటనే నిలబడి ఎదురు తెన్నులు చూస్తోంది నర్మద.

స్కూటర్‌ని పార్కింగ్ ప్లేస్‌లో పెట్టి, చిరునవ్వుతో పలుకరించి రెస్టారెంట్ లోపలికి దారి తీశాను.

ఎదురుగా సముద్రపు కెరటాలుకనిపించేటట్లు కూర్చున్నాం.

పక్కనే కూర్చున్న నర్మద నా చేతి మీద చేయి వేసి ''అబ్బ! ఎన్నాళ్ళకిలా కలుసుకున్నాం! ఈ జన్మలో నిన్ను మళ్లీ కలుస్తానో లేదో అనుకునే దాన్ని'' అంది నిట్టూర్పు విడుస్తూ.

బేరర్ వచ్చాడు.

వెజిటబుల్ కట్‌లెట్లు, టీ చెప్పాను. మరో పావుగంట కు గాని వాడు రాడు. మనసులో ఏవేవో ఆలోచనలు ముసురుకుంటున్నాయి. ఎలా నచ్చజెప్పాలి నర్మదకి?

తనే ప్రారంభించింది 'ప్రేమ' మీద లెక్చరు.

''పరిస్థితుల కారణంగా ప్రేమికులు విడిపోయినంత మాత్రాన ఒకరి మీద మరొకరికి ప్రేమ పోతుందా? నాకు ఊహ తెలిసిన తర్వాత నిన్నే ప్రేమించాను. ఒకటౌదామనుకున్నాం. కాని పరిస్థితులతో రాజీ పడి ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టడం జరిగింది. మనసొక చోట - మనువొక చోట. ఇలాగే నెట్టుకుపోతున్నాను జీవితాన్ని. అయినా నీవు గుర్తుకురాని రోజు వుండదు., ఎలాగో... ఎలాగో... గడిపేస్తున్నాను రోజులు! నీవు నాకు శారీరకంగా ఎంతో దూరంగా వున్నా మనసులో ఎప్పుడూ నీవే! అందుకే... అందుకే...నీ కోసం తహతహలాడుతున్నాను. నన్నర్థం చేసుకోలేవూ?'' నర్మద తన ఆవేదన వెళ్ళబోసుకుంది.

''పిచ్చి నర్మదా! నేనవేదీ అదే! మనదెంత పవిత్రమైన ప్రేమ! మనసులకు మాత్రమే పరిమితమైనది మన ప్రేమ. దాన్ని ఎందుకు కలుషితం చేయాలి? నీ గురించి తలుచుకొన్నపుడల్లా మనసెంతో ఉల్లాసంగా వుంటుంది. ప్రేమకు శారీరక సంబంధాలతో పని లేదు. అదే ప్రేమకు పరమార్థం కాదు. తప్పు చేశామన్న భావన లేకపోవడం వలనే మనం హాయిగా వుండగలుగుతున్నాం. ఇప్పటి వరకు ఎంతో పవిత్రంగా వున్న మనం ఇక మీదట కూడా అలాగే ఎందుకు వుండకూడదు? ఒకసారి ఆలోచించు'' నచ్చజెప్పే ప్రయత్నం చేశాను.

నా ప్రయత్నం వృథా కాలేదు.

తన వాదనలో కాస్త మార్పు వచ్చింది.

''నేనెలాగైనా ఈ రోజు నీతో గడపాలనే వచ్చాను'' అంది.

''ఒ.కె. నర్మదా. నేనెంత చెప్పినా నీకు అర్థం కావడం లేదు. తప్పు చేశానన్న భావన నిన్ను రేపటి నుండే పీక్కు తింటుంది. అప్పుడు 'విలన్'లా కనిపిస్తాను. మీ ఆయన ఎదురైనపుడల్లా ఈ రోజు జ్ఞాపకం వస్తుంది. మనస్సుకు శాంతి నశిస్తుంది.

## VIDEOTECH INTERNATIONAL

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*COMPUTERIZED*
*DIGITAL VIDEO CONVERSION*
*NTSC TO PAL, PAL TO NTSC*
*OR TO ANY INTERNATIONAL VIDEO FORMAT.*

*YOUR SOURCE TAPE*
*MAY BE IN ANY OF THE FOLLOWING FORMATS*
*VHS, SUPER-VHS,VIDEO 8, SUPER VHS-C.*

*COMMERCIAL DUPLICATION WILL BE UNDERTAKEN.*

*CALL FOR COMPETITIVE PRICES.*

## JYOTHI SILKS & JEWELS

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: ________________ ________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ________________ ________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

________________________________
Maiden Name

CHILDREN/: ________________ ________________
DATE OF
BIRTH ________________ ________________

ADDRESS: ________________________________
No. Street

________________________________
City State/Zip Code

PHONE: ________________ ________________
Home Office

OCCUPATION: ________________ ________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR

==========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

------------------------------------------

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

**Change in Address:**
**Name:**________________________________
**Address:**______________________________

**City/State/Zip Code**____________________
__________________________________________

హాయిగా సాగిపోతున్న జీవితాన్ని ఎందుకు అశాంతి పాలు చేసుకుంటావు?'' ఈసారి భయపెట్టాను.

నర్మద మాట్లాడలేకపోతోంది. ఇదే అదనుగా భావించి మళ్ళీ నా వాదన మొదలుపెట్టాను.

''చూడు నర్మదా, తలచుకున్నపుడల్లా మనసుకు హాయినిచ్చే క్షణాలు మన మధ్య ఎన్నో దొర్లాయి. మన స్నేహానికి ఎన్నో తియ్యని గురుతులున్నాయి. ఈ ఒక్క అనుభవం లేకపోవడాన్నే ఆ తలపులన్నీ తియ్యటి తలపులుగా మిగిలాయి. వాటిని దూరం చెయ్యకు! అంతే కాదు. తప్పు చేశాననే భావన్ను మాత్రం ప్రశాంతంగా వుండ నిస్తుందా? మన ప్రేమ ఒక మధుర స్వప్నంగా మిగిలిపోనీ నర్మదా!! మన ప్రేమ అమరప్రేమగా నిలిచిపోనీయవూ?'' ఇన్ని మాటలు ఎలా వచ్చాయో నాకే తెలియలేదు.

నర్మదలో చాలా మార్పు వచ్చింది.

అప్పటికి 'టీ' తాగడం కూడా పూర్తి అయింది.

సముద్రపు ఆవలి ఒడ్డు నుండి చంద్రోదయం అవుతోంది. ఆ వెలుగు రేఖలు నీటి మీద పరుచుకుని తళతళలాడుతున్నాయి. ఇసుక తిన్నెలను సైతం వెండి కొండల్లా మార్చేసింది వెన్నెల. ఆ దృశ్యం మనోహరంగా వుంది.

తరువాత సంభాషణను మార్చి తన కుటుంబ విషయాలు తెలుసుకున్నాను. మరి కాస్సేపు కాలేజీ సంగతులు నెమరువేసుకున్నాం.

''అయితే నీ నిర్ణయంలో మార్పు లేదా?'' అంది సీరియస్‌గా.

అవునన్నాను.

వెంటనే నా చెయ్యి తీసుకుని తన పెదాలపై పెట్టుకుని చుంబించింది.

''నన్ను బస్ స్టాండులో దిగబెట్టు... విజయనగరం వెళ్ళిపోతాను'' అంది.

నేను మారు మాట్లాడలేదు. బేరర్ తెచ్చిన బిల్లు చెల్లించి, వెంటనే బయటపడి బస్ స్టాండుకు తీసుకుని వెళ్ళి 'నాన్ స్టాప్' బస్సు ఎక్కించాను.

టైం చూసుకున్నాను. ఎనిమిది కావస్తోంది.

ఒకసారి ఊపిరి తిత్తుల నిండా గాలి పీల్చుకున్నాను.

'ఇప్పుడేం చేయాలి?' అన్న ప్రశ్నతోపాటుగా 'రాజు ఇంటికి వెళ్ళాలిగా' అన్న జవాబు కూడా స్ఫురించింది.

అంతే... మరో పది నిముషాల్లో స్కూటర్ అక్కయ్యపాలెంలో వున్న రాజు ఇంటి ముందు ఆగింది.

*   *   *   *

రాజు, నేను హైస్కూలు నాటి మిత్రులం. ఏ క్లాసులోనూ విడిపోకుండా డిగ్రీ వరకు పక్కపక్కనే కూర్చుని చదువు పూర్తి చేశాం.

నర్మద విషయం విన్న రాజు ''పాపం చాలా ఆశాభంగం చేశావురా'' అన్నాడు.

''నాన్సెన్స్... అన్నీ తెలిసిన నువ్వు కూడా అలా మాట్లాడతావేంరా? మా స్నేహం ప్రారంభ దశలోనే కొన్ని షరతులు విధించిన సంగతి నీకు తెలీదూ? అందుక్కారణం కూడా నీకు తెలుసు కదా! పెద్దల్ని కాదని వివాహం చేసుకున్న మా అన్నయ్య ఎన్ని ఇబ్బందులు పడిందీ... చివరికి ఎలా చితికిపోయిందీ నీకు తెలీదా? అందుకే గదరా ప్రేమను మనసులోనే చంపుకుని ఆంక్షలను బలవంతంగా రుద్దుకుని, ధైర్యంచేయలేక పిరికి వాడినయ్యాను. ఇప్పుడు వగచి లాభం ఏమిటి? ఈ ఒక్క రోజు సుఖం కోసం ఆ వివాహితను కళంకపరచలేక, ఆమెకు ఎలా నచ్చజెప్పాలో తెలియక నెల రోజుల్నుంచీ ఎంత వేదన అనుభవించానో నీకు తెలీదేమిత్రా?'' కాస్త బరువుగా వచ్చాయి మాటలు.

''సరే లేరా. ఇప్పుడవన్నీ ఎందుకు? నీ ప్రోబ్లమ్ సాల్వ్ అయింది కదా! అంతే కాకుండా తనని సరైన మార్గంలో పెట్టావు... పద... అలా వెళ్ళి 'అమరావతి'లో భోజనం చేసి, 'జగదాంబ'లో సినిమా చూద్దాం.'' అని వాడు అనడం, మేము బయలుదేరడం ఒకే క్షణంలో జరిగాయి.

*   *   *   *

సంవత్సరాలు రెండు కరిగిపోయాయి.

ఒంటరితనం పోయింది.

బాధ్యతలు పెరిగాయి.

స్నేహితులు తగ్గిపోయారు.

ఆఫీసు నుండి సరాసరి ఇంటికి రావడం అలవాటయింది.

*   *   *   *

అలవాటుగా ఆరు గంటలకు ఇల్లు చేరుకున్నాను. పుస్తకం పట్టుకుని సోఫాలో కూర్చుని, దృష్టిని వీధి గుమ్మం మీద నిలిపిన అర్థాంగి 'ఉమ' ఎదురొతుందని ఆశించాను.

కాని... ఎవరదీ... పుస్తకం పట్టుకుని... తదేక దీక్షతో చదువుతున్న ఆ యువతి... ఉమ కాదు... మరి... మరి.... నర్మద!!

ఎలా వచ్చింది?

ఎప్పుడొచ్చింది?

ఎందుకొచ్చింది?

మళ్ళీ....

నో.. నో...

అంతలో వచ్చింది ఉమ రెండు కప్పుల టీ తో.

''మన పెళ్ళికి రాలేకపోయిందటండీ. 'నర్మద', నా చిన్ననాటి నేస్తం. ప్రస్తుతం ఈ ఊళ్ళోనే వుంటున్నారట'' పరిచయం ముగించింది ఉమ.

''మీరు మాట్లాడుతూండండి. నేను టీ తెచ్చుకుంటాను'' అని లోపలికి వెళ్ళింది ఉమ.

నర్మద ఏం మాట్లాడుతుందోనని ఆసక్తిగా చూస్తున్నాను.

''నన్ను సరైన మార్గంలో పెట్టిన మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో తెలియట్లేదు. తెలిసీ తెలియని వయసులో ఏర్పడే స్నేహాన్ని స్నేహంగానే భద్రపరచుకోవాలన్న మీ సలహా నన్ను మామూలు మనిషిని చేసింది. ఆ రోజు మీరు అలా తిరస్కరించకపోతే నేనేమై వుండేదాన్ని? ఎంతో ప్రేమగా చూసే మా ఆయనకు ఎంత ద్రోహం తలపెట్టాను! మా కాపురాన్ని నిలబెట్టిన మీకు మరోసారి కృతజ్ఞతలు'' అని చెప్పి చర చరా వంటగదిలోనికి వెళ్ళి ఉమ వద్ద శలవు తీసుకుని, నాకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా వెళ్ళిపోయింది నర్మద.

నా మనసులో అగ్ని గుండం చెలరేగింది.

అర్థంలేని ఆంక్షలతో మనసును చంపుకున్న పిరికి వాడిని. ఒక పిరికివాడి ప్రేమ కథకు ప్రభావితమైన మరో పిరికివాడిని. పరిపూర్ణమైన నర్మద ప్రేమను తిరస్కరించాను. పెద్దల మాటలు కాదనలేక ఉమను అర్థాంగిగా స్వీకరించాను.

ఉమకు డబ్బుంది.

అందం వుంది.

నన్నే తన జీవిత భాగస్వామిగా భావిస్తోంది.

అయినా, ఎక్కడో.... ఏ మూలనో... మనసులో వెలితి... అది ఏమిటి?.... ఎందుకు ఆ న్యూనతా భావం నన్ను అప్పుడప్పుడు పలకరిస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధా నం లేదు నా వద్ద. నా మనసులోని ఈ భావాల్ని పంచుకోడానికి నా మిత్రుడు రాజు కూడా దగ్గర్లో లేదు. ■

## కాన్వెంట్ జంక్షన్

మొదటి నీలిస్కర్టు
జాలికి తల ఒగ్గి
ప్రణయ పతాకంలాగ ఎగిరి నవ్వినపుడు
ఎండలో ఎనిమిది గంటల తపస్సు పండిందను-
కున్నాడు
పాత పిట్టగోడ సింహాసనం మీద
ఆడిడాస్ టోపీని రాజమకుటంలా సవరించి
వినమ్రుడై ఆశను వరించి నిలబడ్డాడు
కాన్వెంట్ల సాయంత్రపు గేట్లు తెరుచుకుని
కుందేళ్ళు నెమళ్ళు హంసలు రాచిలకలు
తెలి నీలికలలు కిలకిలా ప్రవహించి రాగా
ఫుట్‌బోర్డు మీద ఒక పాదం
నగరం మీద ఒక పాదం మోపి
త్రివిక్రముడై తిట్లన్నీ విదిలించుకున్నాడు
గుండె కన్ను గులాబీకి అప్పగించి
ఫెయిర్ అండ్ లవ్లీని సందట్లో స్పృశించి
రంగు రంగుల గొడుగు మీద
వాన చూపుల్ని కురుస్తూ
చెలియలి సముద్రం దాకా వెన్నంటి నడుస్తూ
చుక్కలు దూరేవేళకి
చుక్క నవ్వుని ఏరుకుని
ఊర్ని జయించిన హీరోలా బోరవిడిచి తిరిగాడు
ఎల్లుండి దేవదాస్ బెనర్జీ అయితేనేమి
ఇవాళ్టికి ఇంద్రకాంత్ ప్లెజర్జీలా వెలిగాడు

—కనకప్రసాద్

*Clemson, SC*



## MOVIE TIME

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

**718 539 2214**

## ORIGINAL

## TELUGU MOVIES

WE DO CONVERSION:

**PAL ⟷ NTSC**

WITHOUT COLOR DROP

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA ALSO

**WE SHIP BY U.P.S.**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

---

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

WE CAN SAVE YOU MONEY

## VISITOR'S MEDICAL INSURANCE

NO AGE LIMIT • BEST RATE IN TOWN
MORE THAN ONE COMPANY TO CHOOSE FROM

CALL:

**RAMESH PATEL**

**1-800-344-9540**

CIA COMMUNITY INSURANCE AGENCY INC

QUALITY SERVICE TO THE COMMUNITY SINCE 1980

Youth Forum

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

K.V.Rao

1. On the average, both men and women have about 5 million hairs on their bodies. Fair haired have more than redheads; blacks more than whites and people of certain races have more hair, etc. It's genetically predetermined and partially influenced by sex harmones.
2. Yes, there are ! It is a rare condition called alapecia totalis. Believe it or not these people are born with hair, but lose them fast and nothing remains. It is not connected to any other medical condition. These people have normal hair roots in the skin on biopsy.
3. The totally hairless areas on the body are the lips, palms of the hands, soles of the feet, sides of the fingers and toes;and and tips of the toes and fingers.
4. Hair follicle- living tissue, but hair itself is not. Hair 'grows' from hair root, where keratin is deposited to form the new hair which pushes the older part out, making the hair longer.
5. Hair grows more or less at about 0.4 inches per month, slightly more in summar in humans. Its growth is uneffected by any of the hair tonics and stimulators. The nutrional status of the individual has the control on growth. Certain chemicals like cancer drugs, certain serious illness like typhoid, and certain setbacks in life can adversely effect the rate of growth or even cause loss of hair. Certain chemicals in the so called hair tonics work as irritants and increase the circulation and stimulate the dormant hair roots. Action of minoxidil (Rogaine)is not well defined, but it works in some cases.
6. No ! This is a common misconception.
7. Approximately 100 hairs are lost and replaced (by growth of new hair from other hair roots) a day. Sometimes more; sometimes less, but losing hair by worrying is not true.
8. It is not true for normal colored hair to turn white overnight as a result of anything. It is a gradual transition, one hair at a time. Premature greying is again heridatory, while smoking, asthma and some rare diseases can produce premature greying. Albinos do not have the black pigment.
9. Again this depends on genetic factors - it can be as much as 100,000 in one square inch ! but usually it is about 10,000 per sq in.
10. Swami Pandarasannidhi of India was reported in 1949 to have hair 26 feet in length. He was supposed to be effected by a rare skin disease, which effected the hair. Longest moustache was that of Mansuriya Din of India which extended to 102", when recorded in 1962.
11. Hans N Langseth of Norway, who later became a US citizen, had a beard of 17½ feet at the time his death.
12. Nobody knows exactly, but it is estimated to be about 6 years. The longer the hair, the greater the chances of getting 'caught' and pulled out.
13. Metals like Calcium, Magnesium, Sodium, Potassium,Lead, Copper, Zinc, Iron Manganeese, Phosphorus, and Cadmium are found.
14. Yes! Each human hair is fairly distinctive from others, although it is not as specific as fingerprints. Hairs store Arsenic for a long time too.
15. Egyptians, including Cleopatra, used all sorts of dyes/coloring for their hair/eyelashes/cheeks which was known to them from Ist cent BC.
16. Baldness almost always is due to genetic factors. Occasionally a serious illness or a heavy fungal infestation of the scalp or anticancer drugs can produce temporary baldness. Baldness is the climax of failure of new hair growth, while the naturally occuring hair-falling is occuring at the normal rate or an accelerated rate. Receeding of the hair at the forehead at later age in life is a feature of male harmones; and this can occur even in females, with the little male harmone they produce !
17. There are 'millions' of cures for baldness; none guaranteed. Hair tonics, hair stimulants and recently Rogaine have come into the world as such.
18. Alfred West of London has split human hair 17 times into 18 parts on 8 different occasions !
19. Commonest dye that is used is one of black; but hippies and yuppies use any color from violet to green/ orange/blue etc.
20. The reason some women develop facial hair is not because they have more male harmone, but their facial hair follicles are very sensitive to the small amount of male harmone circulating in them.

54

NRI Services

# "I couldn't go to an Ivy League School. But I want to make sure my children do!"



## Introducing ANZ Grindlays **Children's Graduate Plan**

As a parent, it's your dream to send your children to the best School. But you know how expensive education in an Ivy League School is - a professional course in management, medicine, engineering or law can cost you upward of $ 40,000 a year.

### Tax benefits and rapid growth

Now ANZ Grindlays Bank can make your dream a reality. With Children's Graduate Plan. A unique savings plan which offers the added advantage of tax exemption.

The plan works under the provisions of the Uniform Gifts to Minors Act (UGMA). You can gift up to $ 10,000 each year per parent, to each of your minor children. Your gift to your child is free from US Gift Tax. When combined with the high returns of an FCNR deposit, the growth opportunity created is a benefit available only to NRIs.

### Choose your own savings program

Depending on your income, you can decide on how much you want to save every year. Your deposit will be placed under the FCNR program of RBI. This way, your savings earn very high returns, plus, you also save on taxes.

This excellent opportunity comes to you from ANZ Grindlays Bank, India's first and largest foreign bank, offering a range of products and services tailor-made for NRIs.

Discover ANZ Grindlays Children's Graduate Plan. And let your NRI status work to your children's advantage.

*These deposits are offered under the Foreign Currency Non Resident Deposit Plan of the Reserve Bank of India, and are subject to the rules and regulations governing these deposits.*

*The deposits are not insured by FDIC or any other deposit insurance corporation in the USA.*

**Talk to Mr. Anil Chaturvedi, Vice President and Senior Representative or Mr. Suresh Kumar, Asst. Vice President and Representative, before you decide on your next savings plan.**

# CALL 1-800-6767-NRI

For more information, mail this coupon.

"I want to make sure I can afford to send my children to an Ivy League School. Please rush my free ANZ Grindlays Children's Graduate Plan Information Package."

(Please fill in capital letters)

Name: ____________________

Address: ____________________

City: __________ State: __________ Zip: __________

Telephone (Day): __________ (Home): __________

Please mail to: Mr. Anil Chaturvedi, Vice President & Senior Representative (Americas), ANZ Grindlays Bank, 120 Wall Street, New York, NY-10005, USA. Tel.: (212) 820-9800/1-800-6767-NRI

**ANZ Grindlays Bank**
Non Resident Indian Services

120, Wall Street, New York, NY – 10005, USA. Tel.: (212) 820-9800/9107 9112/9132/9133/9134/1-800-6767-NRI.

Ogilvy & Mather Direct 3362

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

($5 on every booking received in April - July will be contributed to a temple of your choice)

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents

# NEW YORK'S NEWEST LANDMARK

## ARE YOU MOVING ABROAD?

## LOOKING FOR 200 VOLTS

### APPLIANCES AND ELECTRONICS?

COME TO *Sam and Raj* WE ARE T.R. EXPERTS

**Big Selection of 110/220 volt appliances**

**Big Selection of Gift Items & Watches**

| | | | |
|---|---|---|---|
| T.V. | TYPEWRITERS | CARPHONES | HOUSEWARES |
| V.C.R. | TELEPHONES | CAMERA | LUGGAGES |
| CAMCORDERS | FASCIMILIES | COMPUTERS | MAJOR APPLIANCES |

The Friendly Guys

## Remember Their Names

## *SAM & RAJ*

**18 years of Experience, Reliability & Service**

**The Oldest Indian Establishment in the U.S.A.**

OPEN 7 DAYS

37-08 74th STREET, JACKSON HEIGHTS, NEW YORK 11372

TEL: (718) 651-6969, (718) 466-1004, FAX: (718) 458-3771

